Reg. No. 1118

విశిష్ట పత్రిక అణ్ణాన్ద.

ఆంధ్రపత్రిక

315916

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 19-6-1944 No 68

ఫ్యాషన్

మిక్కిలి ఉత్తేజకరమైన చిత్రము

ఇపుడు ప్రదర్శింపబడుచున్న స్థలము :

మౌంట్ రోడ్. వెల్లింగ్టన్ లో ఫోన్: 2394.

(ప్రదర్శనాలు మామూలే)

చెర్బోర్గ్ పశ్చిమ కోస్తాకు 5 మైళ్లలో మిత్రసేనలు

సెయింట్ సాపూర్ దక్షిణ దిశనుంచి జర్మన్ సేనల పలాయనం

లండన్, జూన్ 18:—

చెర్బోర్గ్ ద్వీపకల్ప పశ్చిమతీరం ప్రస్తుతం అమెరికన్ సేనలు కనుచూపుమేరలోకి వచ్చింది. సెయింట్ జేర్మేన్ నొహోయిమిత్రసేనలు వశపరచుకొనినని మిత్రరాజ్య 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. ఐతే, ఈ వార్త ఇంకా ధృవపరచలేదుగాని, యుద్ధరంగంలో వున్న వారిద్వారానే వస్తున్నందువల్ల ఎవరూ కాదనలేదు.

చెర్బోర్గ్ ద్వీపకల్పాన్ని మిత్రసేనలు తూర్పుకోస్తానుంచి పశ్చిమకోస్తా వరకు ముక్కచెక్కలుగా విభజించివేయదోస్తున్నవనే భయంకొద్దీ, జర్మనులు సెయింట్ సాపూర్‌కు దక్షిణంగా వున్న తమ సేనలను ఉపసంహరిస్తున్నారు. మిత్రసేనల కత్తెరదోనులలో నాజీసేనలు నలుపంచా చూసుకోవడమే ఇందులోని ఉద్దేశం. జర్మన్ సైనికులు తమ మూడుముద్దలలో దక్షిణదిశన తరలిపోతున్నారని మిత్రవైమానికులు తెలియజేస్తున్నారు. అక్కడ నుంచి ఖాళీచేయడం అత్యవసరమని జర్మనులు అభిప్రాయపడుతున్నారన్న మాట.

సెయింట్ సాపూరు ఓర్విల్లే రోడ్డుపైగా పురోగమిస్తున్న అమెరికను సేనలు కొన్ని కొన్నిచోట్ల ద్వీపకల్ప పశ్చిమకోస్తాపు 10,000 గజాల (దాదాపు 5మైళ్లు) దూరంలోకూడా లేవు.

సెయింట్ జేర్మేన్ నొహూ పశ్చిమకోస్తాలోని బార్ఫ్లి రస్తాపై సెయింట్ సాపూరుకు ఆరుమైళ్లు వాయవ్యంగా వున్నది.

కారెంటాన్:

కారెంటాను రంగమంతటా యుద్ధం ప్రజ్వలించింది ద్వీపకల్ప మధ్యభాగంలో అమెరికనుసేనలు జర్మనులు జరిపిన రెండు ఎదురుదాడులను తరిమివేశారు. కారెంటానుపై నాజీసేనలు తిరిగి ఫిరంగికాల్పులు ప్రారంభించినవి.

మిత్రసేనలు స్వాధీనపరుచుకున్న సెయింట్ సాపూరు పట్టణం సర్వనాశనమైంది. తిరోగమిస్తున్న జర్మను సేనలు తీవ్ర ప్రతిఘటనను సాగించినవి. సెయింట్ సాపూరు పరిసరాలలో ఇప్పుడు యుద్ధం సాగుతున్నది. వంటసాలలో పనిచేసేవారినీ, కాంటీను గుమాస్తాలనూ కూడా జర్మనులు తుపాకులుఇచ్చి యుద్ధరంగానికి తెస్తున్నారు. చాలామంది శత్రుసైనికులు మిత్రసేనలకు ఖైదీలుగా చిక్కుతున్నారు. వీరిలో రష్యనులు కూడా వున్నారు.

సెయింటు సాపూర్‌ను దాటిన అమెరికను సేనలు డోవ్‌నదికి అడ్డంగా చేరినవి. క్వీన్ విల్లీ పట్టణం అమెరికనుల చేతులలోనే వున్నది. కాని జర్మనులు దానిపై ఫిరంగికాల్పులు సాగిస్తున్నారు. క్వీన్ విల్లీ చెర్బోర్గు ద్వీపకల్ప తూర్పుకోస్తాలో వున్నది.

కేన్‌రుగ్:

నార్మండీరంగ వామపార్శ్వంలో కేన్ కాల్వవద్ద జర్మనుసేనలు తెగించి రెండు దాడులు జరిపినవి. మిత్రసేనలు ఈ రెండు దాడులను తరిమివేసినవి. మొదటిదాడి ఎస్కాబిల్లీ వద్దను, రెండవది బ్రబిల్లీ వద్దను జరిగినవి. ఈ రెండు పట్టణాలు ఓర్నీనది తూర్పుఒడ్డున వున్నవి. జర్మనులు టాంకులను విస్తృతం ఉపయోగించారు. గత 24 గంటలలో మిత్రసేనలు పరిమిత పురోగమనాన్ని మాత్రమే సాధించగలిగినవి.

చెర్బోర్గుద్వీపకల్పంలో మిత్రదళాలకు ఇప్పటికీ అదనపు సైనికసహాయం అందుతూనే వున్నది.

ప్రధానసరస్తాను నరికివేయడానికి లీహావెయిద్వారా పురోగమిస్తున్న మిత్రసేనలు లీహావెయిసు దాదాపు ఆరుమైళ్లు ఈశాన్యంగా చేరగలిగినవి.

వాంటిబోర్గ్:

వాంటిబోర్గు విధులలో బాహాబాహి యుద్ధం ఇప్పటికీ జరుగుతున్నది. నగరంలో అధికభాగం ఇప్పటికీ జర్మనులకిందనే వున్నదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు. ఐతే, ఈ పట్టణం ఇప్పటికి చాలాసార్లు చేతులుమారింది. క్వీనువిల్లీ దాటిన మిత్రసేనలు ఇప్పటికి సికోపే నదివద్ద స్థావరాలు ఏర్పాటుచేసుకోలేదు. చెర్బోర్గుద్వీపకల్పాన్ని ముక్కముక్కలుగా విభజించి పశ్చిమదుర్గోపడ మసేదు సులభసాధ్యమైన విషయంకాదు. ప్రతిచోటా జర్మనులు భయంకరంగా ప్రతిఘటిస్తున్నారు.

టిల్లి రంగం:

మిత్రసేనలు నార్మండీలో మరికొంత చొచ్చుకుపోయినవి టిల్లీ సర్ సూయెల్లీస్‌కు తూర్పు పశ్చిమదిశలగావున్న గ్రామాలు మిత్రసేనలకు వశపడినవి. ఇసిగ్నీకి దక్షిణంగా జైర్-టూట్ కాల్వను మిత్రసేనలు చేరినవి.

టిల్లీ-విల్లర్స్ బోకెజ్ ప్రాంతంలో ప్రస్తుతం ఘోరయుద్ధం జరుగుతున్నది ఐతే, పరిస్థితి మొత్తంమీద తికమకగానే వున్నది.

టిల్లీకి ఈశాన్యంగా 3 మైళ్లలోవున్న క్రిస్టెట్ అనే పట్టణంపై బ్రిటిష్ సేనలు దాడి సాగిస్తున్నవి. కామాంట్-టిల్లీల మధ్య మిత్రసేనలు కొంత స్థానిక పురోగమనం సాధించినవి.

చెర్బోర్గు ద్వీపకల్పంద్వారా సాగుతున్న విజృంభణలో మిత్రసేనలు కొన్ని జర్మన్ రక్షణస్థానాలను ఆక్రమించుకున్నవనీ, కొన్ని కొన్నిచోట్ల నాజీశ్రేణుల వెనుకభాగాలలోకి చేరగలిగినవనీ జర్మన్ రేడియో ప్రధాన ప్రతినిధి డాక్టర్ షెర్కాఫ్ ప్రకటిస్తున్నాడు.

ఎల్బాదీవిపై మిత్రసేనలు

లండన్, జూన్ 17: పంచమ సైన్యంలోని ఫ్రాన్సు సైనికులు నేటిదినంనుంది లాటరుడిటా సిగ్నిగారి నాయకత్వాన ఎల్బాదీవిలో దిగిరని అధికార ప్రకటన గావింపబడినది.

ఎల్బాదీవిపై ఫ్రాన్సుసేనలు దిగుటకు పూర్వం ద్వీపపుప్రధానపట్టణం పోర్టోఫెరోలుమీదను మరికొన్ని ప్రధానతీరపురమాలుమీదను రేడియోస్టేషనుమీదను మిత్రవిమానాలు బాంబులవర్షం కురిపించినవి. ఈ ద్వీపపు దక్షిణపుదిక్కుగనున్న మారినాడి కాంపోగ్రాప్రాంతాన దాదాపు 60 నావలలో మిత్రసేనలు దిగినవి. ద్వీపమునకు ఉత్తరభాగమునందున్న టార్టిఫెరోలో కొంతసేన దింపబడినది. శత్రువుల ప్రతిఘటన అధికంగ వున్నదనియు, అన్నిచోట్ల తీవ్రమగు పోరాటం సాగుచున్నదనియు, పెక్కుమంది శత్రుసైనికులు ఖైదులుగ పట్టువడిరనియు అధికారప్రకటదీ గావింపబడినది.

నెపాలియను ప్రవాసస్థానంగ ఈదీవి చారిత్రకఖ్యాతిగాంచినది

బాబు రాజేంద్రప్రసాద్

నిర్బంధకాలపరిమితి హెచ్చింపు

పాట్నా, జూను 17:

బాబు రాజేంద్రప్రసాదుగారి నిర్బంధకాలం డిటెన్సను ఆర్డినెన్స ప్రకారం మరి ఆరునెలలు పొడిగించబడింది. ఈ ఆర్డినెన్స 1944 లో సృష్టించబడింది.

'ఆగస్ట్ అల్లరుల'కు బాధ్యత ప్రభుత్వానిదే

వేవెల్‌కు గాంధిజీ లేఖలు

'బ్రిటిష్‌ప్రభుత్వ విధానం మార్పు చెందాలి'

క్విట్ ఇండియా తీర్మానం స్పష్టీకరణ

"భారతదేశంలోని బ్రిటిషుప్రభుత్వమునూ, బ్రిటిషువిధానమునూ ఎంత విమర్శించినా, మే మందరమూ బ్రిటిషువారి పరమమిత్రులము. మీరు మమ్ముల విశ్వసించిన నాజీజం, ఫాసిజం, జపానిజం మొదలైన వాటిపై జరుగుచున్న పోరాటములో మేము అత్యంత సహాయులమని మీరే తెలుసుకుంటారు.

"భవిష్యత్తునుగురించిన వాగ్దానములు నిరూపణములు. యథార్థమైన యుద్ధయత్నం అంటే భారతీయులవాంఛితులు సంతృప్తికావడమే."

ప్రభుత్వమే కోరుకున్నది

"త్వరపడి కాంగ్రెస్‌వాదుల అరెస్టుచేయుట జరిగిన పిదప సంభవించిన సంఘటనల బాధ్యత ప్రభుత్వముపైననే ఉన్నది. ఎంచేతనంటే, తీర్మానకర్తలు గాక, ప్రభుత్వమే ఆ సంకటస్థితిని కోరుకొనినది.

"కాంగ్రెస్‌పై, నాపై తెచ్చిన ఆరోపణల విషయమై మేము నిరపరాధులము.

కారాగారమే సముచిత స్థానం

"మీ జాబులో మీరు తెలిపిన అభిప్రాయములకే మీరు కట్టుబడియున్నంతవరకూ, నాలాంటివారికి ప్రభుత్వ కారాగారమే సముచిత స్థానమని నేను మీతో ఏకభవించు తాను. ప్రభుత్వంలో హృదయ పరివర్తనము, దృక్పథము, విధానములందు మార్పు లేనంతవరకూ మీ ఖైదీగా ఉండుటకు తృప్తిపడుచున్నాను."

ఆగాఖాన్ భవనమున నిర్బంధవాస మనుభవించుచుండిన కాలములో (గత ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసములు) గాంధిజీ - వేవెల్‌ప్రభువుల మధ్య 'వస్తుత పరిస్థితులగురించి ఉత్తరప్రత్యుత్తరములు జరిగినవి, రాజప్రతినిధికి వ్రాసిన మూడు లేఖలలోనూ గాంధిజీ పై విషయములను తెలిపినారు.

విదేశీ జరుపర కాంగ్రెస్‌వాదులను నిర్బంధభవనం దుంచుటకు గల కారణములను ఆయా నిర్బంధితులకు తెల్పుచూ ప్రభుత్వమువారు నిర్బంధితులందరికినీ జాబులు వ్రాసినారు. గాంధిజీకి, కార్యవర్గసభ్యులకునూ అట్లే ప్రభుత్వమువారు వారిని నిర్బంధించుటకు కారణములు తెలిపియుండిరి. ప్రభుత్వ మంపిన జాబును సమూహానముగ ముందు గాంధిజీయే వేవెల్‌ప్రభువుకు లేఖ వ్రాసియున్నాడు. ఆ లేఖపై ఇరువురి మధ్య ఉత్తరప్రత్యుత్తరములు జరిగినవి.

ఇటీవల గాంధిజీ అనారోగ్య కారణమువలన నిర్బంధవిముక్తుడైన పిదప, కొందరు నాయకులు మహాత్ముని చూచి ప్రతిష్టంభన పరిష్కారమునకు పూనుకొనవలసిం దని కోరియుండిరి. గాంధిజీ నాయకులందరికినీ ఈ ఉత్తర ప్రత్యుత్తరముల ప్రతిని చూపిరట. నేడు ప్రముఖ భారతనాయకు లందరివద్దనూ ఈ లేఖల ప్రతులు గలవు. గాంధిజీ పూనా చేరిన పిదప ఈ లేఖ లు ప్రచురణకు విడుదలయైనవి.

ఉత్తర ప్రత్యుత్తరాల వివరము

బొంబాయి, జూన్ 17: మహాత్మ గాంధిగారికి, రాజప్రతినిధి వేవెల్ ప్రభువుకు ఈ క్రింది ఉత్తర ప్రత్యుత్తరములు జరిగెను.

ఆగాఖాన్ కారాగారం, ఫిబ్రవరి 17:

ప్రియమిత్రమా,

మిమ్ముల కలుసుకొను భాగ్యము నాకు కలుగకపోయినను పిలువవలె ననియే నేను మిమ్ములను 'ప్రియమిత్రమా' అని సంబోధించుచున్నాను. బ్రిటిషువారికి నేను అత్యంత పరమవిరోధిని కాకపోయి నను కనీసము నన్ను పరమవిరోధిగ బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులు పరిగణించుచున్నారు. మానవకోటికి దాసుడ ననీ, స్నేహితుడ ననీ భావించుకొనుచుందును. బ్రిటిషువారన్న మూ భిన్న భావ ము లేదు. నా సౌహార్దతకు సూచకముగ భారతదేశములో బ్రిటిషుప్రభువుల ప్రథమ ప్రతినిధి అయిన మిమ్ముల 'మిత్రమా' అని అనుచున్నాను.

నన్నేల నిర్బంధించిరో దెలుపుమా, నామీట ఏమైన యున్నచో వివరింప నవకాశ మొసగుచు, ఇతర మిత్రులతో బాటు నాకుగూడా తెలుపంపిన నోటీసును అందుకొంటిని. వెంటనే నా సమాధానమంపితిని, గాని ఇంతవరకు ప్రత్యుత్తరము రాలేదు. 13 రోజులుఆగి, మరల నొకసారి హెచ్చరించిగూడా యుంటిని.

నా మిత్రులు కొందరికిమాత్రము నోటీసులు అందినవని నేను పైన పేర్కొంటిని. అది వాస్తవము. నాతో ఈ నిర్బంధవాసమునందున్న ఆగ్రరెలో ముగ్గురుమాత్ర మే వీటిని అందుకొనిరి. మిగతా వారందరికినీ కాలక్రమమున నోటీసులు పంపెదరని తలంతును. ఇదంతా ఏదో లాంఛనము తీరుటకై చేసినట్లు కనిపించుచున్నది గాని మీరు మాకు న్యాయముచేయ సంకల్పించినట్లు తోచదు. ఈ జాబును తర్కముతో నింపుట నా అభిమతముగాదు. కాంగ్రెసు పైననూ, నా పైననూ తాము కొన్ని నేరములు మోపియున్నారు.



ఆ నేరములతో మాకెట్టి సంబంధమును లేదు. మే మెట్టి నేరములు చేసియుండలేదు. మీ పూర్వమువుండిన రాజప్రతినిధితో గూడా ఈమాటనే దెలిపియుంటిని. మీకుగూడ ఆ మాటనే పునరుద్ఘాటించియుంటిని. నిష్పక్ష న్యాయవిచారణ సంఘమును, నియమించిన గాని, ప్రభుత్వము నేర మెంచర్చినో, మేము నేర మెంచర్చితిమో-ఎవరు నేరస్థులైనదీ సత్యము బయల్పడగలదు.

విడుదల తీర్మానముపై అసెంబ్లీలో ప్రభుత్వ ప్రతినిధులు గావించిన ప్రసంగములు, సరోజినీ దేవిపై జారీ చేయబడిన నిషేధపు టుత్తర్వు నిప్పుతో చెలగాటము లాడుట వంటిని. జపాను ఓటమికి, మిత్రరాజ్యముల విజయమునకు నేను వ్యతిరేకము ఎరుగకపోలేదు. మిత్రరాజ్య జయముతోబాటు భారత దాస్యశృంఖలములు గూడా తెంచివేయవలెను. విదేశీయుల పీడనము మాకు వలదు వలదోయని యావద్భారతావనియు ఏకకంఠమున ఎలుగెత్తి చాటుచున్నది. అట్టియెడ బ్రిటిషు ప్రాబల్యముగాని, జపానుపరిపాలనముగాని, మరి ఏ పారతంత్ర్యమును గాని నిరోధించియే తీరెదము. ఆ భారతకోటి మనోభిప్రాయముల మూర్తిమంతమే కాంగ్రెసు. కాంగ్రెసు మహాసభ భారత భూమిలో వేళ్లు పారించి ఎంతో దూరము సారించినది.

దనుకు. కాంగ్రెస్, లీగ్ ఉభయపక్షములు హృదయపూర్వకంగా యుద్ధయత్నంలో సాయపడతామని ప్రకటిస్తే తప్ప, ప్రభుత్వానికి వీరికి రాజీ సాధ్యంకాదు.

"శాంతిభద్రతలుగల భారతదేశానికి బాధ్యత తమదేనని చెప్పే బ్రిటిష్‌ప్రభుత్వం, సంతృప్త భారతావనిని సుస్థిరం చేయవలసిన బాధ్యతను సైతం కలిగివున్నది."

మహాదేవ్ మాతృశ్రీ కస్తూరీబాయి స్మృతి

బొంబాయి, జూన్ 17:

ప్యారిలాల్, సుశీలనాయర్, శాంతికుమార్ మొరార్జీ, నేడుదయం ఆగాఖాన్ మందిరానికి వెళ్లి, మహాదేవ్ దేశాయ్, మాతృశ్రీ కస్తూరిబాయి సమాధి రములవద్ద పూజచేసివచ్చారు. ఈవిధంగా వీరు అక్కడికి వెళ్లడం ఇది రెండవసారి.

50 మంది మహారాష్ట్రీ సేవాదళ స్వచ్ఛంద సేవకులు గాంధిజీని దర్శించారు. నేడు తమకు మౌనం అని తెలిసికూడా వారెందుకు దర్శనార్థం వచ్చారని మహాత్ముడు వారిని ప్రశ్నించారు. స్వస్థానాలకువెళ్లి, ప్రజాసేవ చేయడమే తిమ్మిదర్శించే ఉత్తమమైన పద్ధతి అని ఆయన వారికి చెప్పినారు.

గాంధి బృందానికి 7 అతిథి కూపన్లను రేషనింగ్ అధికార్లు ఇచ్చారు. గాంధిజీ ఆహారధాన్యాలేవీ వాడకు గనక ఆయనకు రేషన్ కార్డు ఇవ్వలేదు.

బొంబాయి అసెంబ్లీ స్పీకర్ మావ్లంకర్, స్వామి ఆనంద్‌గారలు నేడు గాంధిజీని సందర్శించారు. గాంధిజీ ఆరోగ్యంలో 'వక్రత ఏమీ లేదు, మంచి వాతావరణం, హాయైనగాలి' అని పరిస్థితిని వివరించి, తనకు పని తీరికలేనందున పత్రికా ప్రతినిధులను చూడజాలనని ప్యారిలాల్ తెలియజేసెను.

గాంధిజీకి పూనాలో హాయిగా వున్నది

పూనా, జూను 17:

మహాత్మగాంధి పూనాకు వచ్చినప్పటి నుంచి ఆయనకు ఒట్టో చాలహాయిగా వున్నది ఇక్కడి వాతావరణం ప్రీతికరంగా వున్నది. ఈ వేళ ఆయన ఎవరికీ దర్శన మివ్వలేదు. ఆయన నేడు సెలవు పుచ్చుకున్నారని ప్యారిలాల్ అన్నాడు.

ప్రకృతి చికిత్సాలయంలో సాధారణంగా రోగులకుజరిగే చికిత్స నంతటినీ గాంధిజీ స్వీకరించడంలేదు. చికిత్సా విధానంలోని కొన్ని అంశాలను మాత్రం గాంధిజీ అనుసరిస్తున్నారు. వివిధములైన ఉష్ణోగ్రతలుగల జలములలో గాంధిజీని లింగస్నానం చేయిస్తున్నారు. నిత్యాదేహం మర్దన చేస్తున్నారు.

మీరాబెన్

న్యూఢిల్లీ, జూన్ 17:

మీరాబెన్ నేడు ఢిల్లీ వచ్చింది.

డిటినియూకు శిక్ష

లాహోరు, జూను 17:

స్పెషల్ జైలులో డాక్టరును కొట్టెనని, డిటినియూ తారాచంద్ గుప్తగారికి ఒక సంవత్సరం కఠినశిక్షను ఒక స్థానిక మేజస్ట్రేట్ విధించెను.

పత్రికల యజమానుల మార్పు

ఢిల్లీ, జూను 17:

ఏ వార్తాపత్రికయొక్క స్వంతదారు హక్కులనుగాని ఎవ్వరునుకేంద్రప్రభుత్వం వారి వ్రాతపూర్వకమగు అనుమతి లేనిది పొందరాదని 1942 న్యూసుపేపరు కంట్రోలు ఉత్తరువునందు (10 డి) అనుక్రోత్తేజమరతును ప్రభుత్వంవారు చేసిరి.

'వైస్రాయిని సంప్రదింపుకై అర్థింతునా?'

గాంధిజీ సంకోచం: జయకర్‌గారి భిన్నాభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, జూన్ 17:

వైస్రాయి మనస్తత్వం బహిర్గతమైన విధం పరికించి, మోడీ, జయకర్, తదితర మిత్రుల సూచన ననుసరించి ఆయనను 'ఇంటర్‌వ్యూ' (సంప్రదింపుకై కలుసుకొనుట) అడగడానికి గాంధిజీ బహుశా సంకోచిస్తూ వుంటారు. జయకర్‌గారి అభిప్రాయ మాత్రం ఇందుకు భిన్నమైనదని తెలుస్తున్నది. వైస్రాయి 'ఇంటర్‌వ్యూ' ఇవ్వకపోతే, ప్రపంచప్రజాభిప్రాయ మనే న్యాయస్థానంలో, తప్పిదం సర్కార్‌వారిదేనని వెల్లడికాగలదని వారి వైఖరి.

రాష్ట్రాలలో ప్రజలకు విశ్వాస్యమైన మంత్రివర్గాలను ఏర్పరచేందుకై కేంద్రంలో కాంగ్రెసేతర మైనారిటీలు కలిసిన జాతీయ ప్రాతినిధ్యంగల మంత్రిమండలి (కాబినెట్) స్థాపనకై చేయదగిన ప్రయత్నమంతా చేయవలెనని జయకర్‌గారు గాంధిజీని అర్థించారని తెలుస్తున్నది. అత్యధిక సంఖ్యాకులు ముస్లిములు గల రాష్ట్రాలకు స్వయంనిర్ణయాధికారాన్ని ఇవ్వడానికి అంగీకరిస్తూ ఒక ఒడంబడికను చేసుకోదగునని, ఇది 10 ఏండ్లవరకు అమలు జరగవచ్చునని జయకర్‌గారు సూచించినట్లుకూడా తెలియవస్తున్నది. ఆవిధంగా జరిగితే సాంఘికవైషమ్యం మారుంకావచ్చునని వారి అభిప్రాయం.

ప్రభుత్వం దీర్ఘకాలం చూస్తూ ఊరుకోలేదని జయకర్‌గారి భావన. 'తరణోపాయం' అనే శీర్షికతో నేడుదయం 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ఈ సందర్భమై ఇలా వ్యాఖ్యానించింది: గాంధిజీ ముందడుగు వేసి సమస్యాపరిష్కారానికై సూచన చేయవలెను. రెండవసంగతి: కేంద్రంలో రాష్ట్రాలలో సంకీర్ణ (కోయలిషన్) మంత్రివర్గాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ఆమోదించవలెను. పాకిస్థాన్ పీఠంపై ఉన్నతాసనంపై కూర్చునివున్న జిన్నాగారు తాము ప్రబోధంచేసే 'సామరస్య' సూత్రాన్ని స్వయంగా ఆచరణయోగ్యం చేయడం మేలు. ప్రాంతీయంగా ఏకసంప్రదాయం విశిష్టంగావుండే రాష్ట్రభాగాలు స్వయంనిర్ణయాధికారాలు కలిగివుండి, నిర్ణీతకాలం దాటిన తర్వాత ఫెడరేషన్‌లో నుండి విడిపోవడానికి హక్కునుపొందగలిగితే, అందుకు ఆతడు అంగీకరించ

బాబు రాజేంద్రప్రసాద్

నిర్బంధకాలపరిమితి హెచ్చింపు

పాట్నా, జూను 17:

బాబు రాజేంద్రప్రసాదుగారి నిర్బంధకాలం డిటెన్సను ఆర్డినెన్స ప్రకారం మరి ఆరునెలలు పొడిగించబడింది. ఈ ఆర్డినెన్స 1944 లో సృష్టించబడింది.

మీరాబెన్

న్యూఢిల్లీ, జూన్ 17:

మీరాబెన్ నేడు ఢిల్లీ వచ్చింది.

డిటినియూకు శిక్ష

లాహోరు, జూను 17:

స్పెషల్ జైలులో డాక్టరును కొట్టెనని, డిటినియూ తారాచంద్ గుప్తగారికి ఒక సంవత్సరం కఠినశిక్షను ఒక స్థానిక మేజస్ట్రేట్ విధించెను.

పత్రికల యజమానుల మార్పు

ఢిల్లీ, జూను 17:

ఏ వార్తాపత్రికయొక్క స్వంతదారు హక్కులనుగాని ఎవ్వరునుకేంద్రప్రభుత్వం వారి వ్రాతపూర్వకమగు అనుమతి లేనిది పొందరాదని 1942 న్యూసుపేపరు కంట్రోలు ఉత్తరువునందు (10 డి) అనుక్రోత్తేజమరతును ప్రభుత్వంవారు చేసిరి.

ఉత్తర ప్రత్యుత్తరాల వివరము

బొంబాయి, జూన్ 17: మహాత్మ గాంధిగారికి, రాజప్రతినిధి వేవెల్ ప్రభువుకు ఈ క్రింది ఉత్తర ప్రత్యుత్తరములు జరిగెను.

ఆగాఖాన్ కారాగారం, ఫిబ్రవరి 17:

ప్రియమిత్రమా,

మిమ్ముల కలుసుకొను భాగ్యము నాకు కలుగకపోయినను పిలువవలె ననియే నేను మిమ్ములను 'ప్రియమిత్రమా' అని సంబోధించుచున్నాను. బ్రిటిషువారికి నేను అత్యంత పరమవిరోధిని కాకపోయి నను కనీసము నన్ను పరమవిరోధిగ బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులు పరిగణించుచున్నారు. మానవకోటికి దాసుడ ననీ, స్నేహితుడ ననీ భావించుకొనుచుందును. బ్రిటిషువారన్న మూ భిన్న భావ ము లేదు. నా సౌహార్దతకు సూచకముగ భారతదేశములో బ్రిటిషుప్రభువుల ప్రథమ ప్రతినిధి అయిన మిమ్ముల 'మిత్రమా' అని అనుచున్నాను.

నన్నేల నిర్బంధించిరో దెలుపుమా, నామీట ఏమైన యున్నచో వివరింప నవకాశ మొసగుచు, ఇతర మిత్రులతో బాటు నాకుగూడా తెలుపంపిన నోటీసును అందుకొంటిని. వెంటనే నా సమాధానమంపితిని, గాని ఇంతవరకు ప్రత్యుత్తరము రాలేదు. 13 రోజులుఆగి, మరల నొకసారి హెచ్చరించిగూడా యుంటిని.

నా మిత్రులు కొందరికిమాత్రము నోటీసులు అందినవని నేను పైన పేర్కొంటిని. అది వాస్తవము. నాతో ఈ నిర్బంధవాసమునందున్న ఆగ్రరెలో ముగ్గురుమాత్ర మే వీటిని అందుకొనిరి. మిగతా వారందరికినీ కాలక్రమమున నోటీసులు పంపెదరని తలంతును. ఇదంతా ఏదో లాంఛనము తీరుటకై చేసినట్లు కనిపించుచున్నది గాని మీరు మాకు న్యాయముచేయ సంకల్పించినట్లు తోచదు. ఈ జాబును తర్కముతో నింపుట నా అభిమతముగాదు. కాంగ్రెసు పైననూ, నా పైననూ తాము కొన్ని నేరములు మోపియున్నారు.

ఆ నేరములతో మాకెట్టి సంబంధమును లేదు. మే మెట్టి నేరములు చేసియుండలేదు. మీ పూర్వమువుండిన రాజప్రతినిధితో గూడా ఈమాటనే దెలిపియుంటిని. మీకుగూడ ఆ మాటనే పునరుద్ఘాటించియుంటిని. నిష్పక్ష న్యాయవిచారణ సంఘమును, నియమించిన గాని, ప్రభుత్వము నేర మెంచర్చినో, మేము నేర మెంచర్చితిమో-ఎవరు నేరస్థులైనదీ సత్యము బయల్పడగలదు.

విడుదల తీర్మానముపై అసెంబ్లీలో ప్రభుత్వ ప్రతినిధులు గావించిన ప్రసంగములు, సరోజినీ దేవిపై జారీ చేయబడిన నిషేధపు టుత్తర్వు నిప్పుతో చెలగాటము లాడుట వంటిని. జపాను ఓటమికి, మిత్రరాజ్యముల విజయమునకు నేను వ్యతిరేకము ఎరుగకపోలేదు. మిత్రరాజ్య జయముతోబాటు భారత దాస్యశృంఖలములు గూడా తెంచివేయవలెను. విదేశీయుల పీడనము మాకు వలదు వలదోయని యావద్భారతావనియు ఏకకంఠమున ఎలుగెత్తి చాటుచున్నది. అట్టియెడ బ్రిటిషు ప్రాబల్యముగాని, జపానుపరిపాలనముగాని, మరి ఏ పారతంత్ర్యమును గాని నిరోధించియే తీరెదము. ఆ భారతకోటి మనోభిప్రాయముల మూర్తిమంతమే కాంగ్రెసు. కాంగ్రెసు మహాసభ భారత భూమిలో వేళ్లు పారించి ఎంతో దూరము సారించినది.

మహాదేవ్ మాతృశ్రీ కస్తూరీబాయి స్మృతి

బొంబాయి, జూన్ 17:

ప్యారిలాల్, సుశీలనాయర్, శాంతికుమార్ మొరార్జీ, నేడుదయం ఆగాఖాన్ మందిరానికి వెళ్లి, మహాదేవ్ దేశాయ్, మాతృశ్రీ కస్తూరిబాయి సమాధి రములవద్ద పూజచేసివచ్చారు. ఈవిధంగా వీరు అక్కడికి వెళ్లడం ఇది రెండవసారి.

50 మంది మహారాష్ట్రీ సేవాదళ స్వచ్ఛంద సేవకులు గాంధిజీని దర్శించారు. నేడు తమకు మౌనం అని తెలిసికూడా వారెందుకు దర్శనార్థం వచ్చారని మహాత్ముడు వారిని ప్రశ్నించారు. స్వస్థానాలకువెళ్లి, ప్రజాసేవ చేయడమే తిమ్మిదర్శించే ఉత్తమమైన పద్ధతి అని ఆయన వారికి చెప్పినారు.

గాంధి బృందానికి 7 అతిథి కూపన్లను రేషనింగ్ అధికార్లు ఇచ్చారు. గాంధిజీ ఆహారధాన్యాలేవీ వాడకు గనక ఆయనకు రేషన్ కార్డు ఇవ్వలేదు.

బొంబాయి అసెంబ్లీ స్పీకర్ మావ్లంకర్, స్వామి ఆనంద్‌గారలు నేడు గాంధిజీని సందర్శించారు. గాంధిజీ ఆరోగ్యంలో 'వక్రత ఏమీ లేదు, మంచి వాతావరణం, హాయైనగాలి' అని పరిస్థితిని వివరించి, తనకు పని తీరికలేనందున పత్రికా ప్రతినిధులను చూడజాలనని ప్యారిలాల్ తెలియజేసెను.

గాంధీజీ ప్రత్యుత్తరము

నిర్బంధ ప్రవాసం, మార్చి 9:—(1944సం.)

ప్రియమిత్రమా,

ఫిబ్రవరి 17వ తేదీని నేను వ్రాసిన లేఖకు మీరు సత్వరముగా ప్రత్యుత్తర మొసంగినందుకు మీకు నేను కృతజ్ఞుడను. నా భార్య మరణించినందుకు మీరున్నూ, వేవెలు ప్రభ్రియున్నూ పరామర్శచేస్తూ నాకు పంపిన సందేశమున కు మున్ముందుగా మీకు నాకృతజ్ఞతావందనము లాచరించుచున్నాను. ఆమె సజీవంగా ఉండియు బాధలు పడుచుండగా, ఆమె బాధావిమోదనార్థము ఆమెకు మృత్యువు మేలని నేనే కోరియుంటిని- కాని, ఆమె మరణించినపిమ్మట, ఈ వియోగమునకై నేను పరితపించవలసిన దానికంటె ఎక్కువగా పరితపిస్తున్నాను. మాది ఒక విశిష్టమైన అసామాన్యదాంపత్యం- మేము ఉభయులము పరస్పరాంగీకారముతో, అప్రయత్నముగా కొన్ని కొన్ని అనుభవసాధనములవల్ల, 1906 సం॥లో మేము మా జీవితములో ఒక స్థిరమైన నియమనిష్ఠగా ఆత్మనిగ్రహమును పాటించుట కొడంబడితిమి. ఈ నిగ్రహపాటనమువల్లనే మా ప్రయత్నములకు అనురాగము అతిశయించినది. ఇదే నాకు ఆనందదాయకమైన విషయము. మేముభయులము రెండు భిన్నవ్యక్తులముగా వర్తించుట మాని వేసితిమి. నేను కోరకుండానే ఆమె నాకై ఆత్మార్పణచేయసాగినది. అందుకు ఫలితమేమిటంటే ఆమె అప్పటి నుంచీ నాకు నిజమైన అర్ధాంగిగా మారిపోయినది. ఆమె మొదటినుంచీ చాలా పట్టుదలగల మనిషి. ప్రారంభదశలో ఇదంతా పెంకితనం అనుకుంటూ ఉండేవాడిని. ఆమె యందున్న యీ పట్టుదలవల్లనే, ఆమెకు కూడా తెలియకుండా, ఆమెయే దౌర్జన్యరహితసహాయ నిరాకరణ తత్వమును ఆచరణ విధానమును నాకు బోధించిన గురువయ్యెను. ఈ సహాయనిరాకరణ పద్ధతిని మొట్టమొదట నాపుటుంబ వ్యవహారములందే నేను సాధకముచేయుట ప్రారంభించితిని. 1906 వ సం॥లో నేను రాజకీయరంగంలో యీ తత్వమును అమలుపరచి నప్పుడు "సత్యాగ్రహ" మనే బాహుళ్యమైన పేరుదానికి నిర్ణయించితిని. దక్షిణాఫ్రికాలో భారతీయులకు అరెస్టులు ఖైదు శిక్షలు ప్రారంభమైనప్పుడు అప్పటి సాత్వికనిరోధకులలో శ్రీకస్తూరిబాయి చేరి పనిచేయుచుండెను. ఈ ఉద్యమంలో నాకంటె ఆమె ఎక్కువ కష్టనష్టములను అనుభవించింది. ఆమె యిచ్చినకొద్దీ అనేకపర్యాయములు ఖైదు శిక్షలకు గురియుండినప్పటికీ, యీ కట్టికడపటి కారాగారవాసమును ఆమె సహించలేకపోయింది. ఈ చెరసాలలో జీవితసౌకర్యము లన్నీ ఉ

వేవెల్‌కు గాంధిజీ లేఖలు

1-వ పేజీ తరువాయి

ఆమెమనస్సును చాలా వేధించింది. నేను అరెస్టు అవుతానని ఆమె యెన్నడూ అనుకోలేదు. నా అహింసాతత్వమును మీరి నేను ప్రవర్తించనని గవర్నమెంటు కు గట్టినమ్మకము నాయందున్నదని నేను ఆమెతో అన్నాను. నాఅంతట నేను అరెస్టుకావలెనని ఉద్యుక్తుడనైతేనే తప్ప గవర్నమెంటువారు నన్ను అరెస్టుచేయరన్నాను. కాని, తలవని తలంపుగా మా అరెస్టులు జరుగుటవల్ల ఆమెకు మనోనిబ్బరము పూర్తిగాపోయి ఒకవిధమైన దుర్బలత్వం ఏర్పడింది. తత్ఫలితంగ ఆమెకు అతిసారవిరేచనములు ప్రారంభమైనవి. ఆమె అరెస్టుఅయినప్పుడే డా॥ సుశీలా నాయరుకూడా అరెస్టు అయియుండుటవల్ల, కస్తూరిబాయి ఆరోగ్యవిషయములో డా॥ సుశీలానాయరు చాలా శ్రద్ధకలిగియుండెను. లేనిచో యీ నిర్బంధప్రవాసమునకు ఆమెవచ్చి నన్ను కలిసికొనియుండక పూర్వమే కాలధర్మము నొందియుండెడిది. ఇక్కడకు వచ్చినపిమ్మట నా సమక్షమున ఆమెకు కొంత ఊపశాంతి కలిగింది. అటుతర్వాత మందులు మాకులు అక్కరలేకుండానే ఆమెకు అతిసార వ్యాధి తగ్గిపోయింది. కాని, ఆమెమనస్సుకు కలిగిన ఆవేదనమాత్రము తగ్గలేదు. ఆమెకు కలిగిన ఆవేదన ఒకవిధమైన రోషావేశంలోనికి పరిణమించి ఆమెశరీరమును క్రమశః కృశింపజేసింది.

(2) పైన్రోజెప్పిన సందర్భపరిస్థితులలో గవర్నమెంటువారి తరఫున పత్రికలో ప్రకటింపబడిన విషయములను నేను చదివినప్పుడు నా మనస్సుకు చాలా కష్టం కలిగింది. ఆప్రకటన కేవలము సత్యమూరమైనది. నాకు అత్యంతం అమూల్యమైన శ్రీ కస్తూరీబాయి విషయములో అట్టి అసత్యవార్త ప్రకటింపబడినది. ఈ విషయములో నేను ఇండియా గవర్నమెంటు (హోం డిపార్టుమెంటు) అడిషనలు సెక్రటరికి వ్రాసికొన్న కంప్లెయింటు కాగితమును మీరు దయచేసి తెప్పించి చదువగోరుచున్నాను. యుద్ధ సమయంలో సత్యమునకే ముందు చావు మూడునని అంటారు. కాని, ఈ యుద్ధమందు మిత్రరాజ్యాల విషయములో అన్యథా వర్తించునని నేను భావించుచున్నాను.

(3) శాసనసభా సమావేశంలో మీరొసంగిన యుపన్యాసము విషయమై వ్రాస్తాను. ఆ యుపన్యాసము యొక్క ప్రతి నొకదానిని మీరు నాకు పంపియున్నారు. మీ ఉపన్యాసము పత్రికలలో ప్రకటింపబడినప్పుడు నేను స్వర్గీయ కస్తూరిబాయి అంత్యావస్థలో ఆమె చెంతనున్నాను. శ్రీ మీరాబాయి పత్రికలలో ప్రకటింపబడినదంతయు నాకు చదివి వినిపించెను. కాని నా మనస్సు అప్పుడు ఎక్కడో ఉంది. అందువల్ల మీ ఉపన్యాసప్రతిని చేతికందిచ్చినట్లుగా మీరు తిరిగి పంపడం నాకు చాలా మేలుగా ఉంది. దానిని ఎంత శ్రద్ధగా చదువవలెనో అంత శ్రద్ధగా నేను చదివితిని. అదంతా చదివిన పిమ్మట, దాని విషయమై కొలది స్వీయాభిప్రాయములను వ్రాయదలంచితిని. మీరు ఆ ఉపన్యాసంలో వెలిబుచ్చిన భావములను అంత్య నిర్ణయములుగా స్థిర సిద్ధాంతములుగా భావించనక్కరలేదని మీరే చెప్పినందువల్ల నాకు తోచినభావములను నేను చెప్పదలంచితిని. ఈ ఉత్తరముద్వారా, మీ అభిప్రాయములు కొత్తరూపమును పొందగలవని ఆశించుచున్నాను.

(4) రెండవపుట మధ్యభాగము లోని "భారతదేశప్రజల క్షేమాభివృద్ధి"ని గూర్చి ప్రస్తావించి యున్నారు. వైస్రాయి ప్రసంగములలో కొన్నింటియందు "భారతదేశవాసులు" అనే మాటను "భారతదేశ ప్రజలు అనే అర్థంలో వాడుచుండుట నేనుచూచియున్నాను. ఆరెండు పదములును పర్యాయపదములే నా?

బ్రిటిష్ ప్రభుత్వ పద్ధతి: "ఇండియాను వీడిపొండి" యను ప్రజాభీష్టం

(5) భారతదేశానికి స్వపరిపాలనా ప్రాప్తి విషయమై మాట్లాడుచు 13 వ పుటలో మీరు యీ క్రిందిరీతిగా వ్రాయియున్నారు

"పైన నేను వివరించిన దంతయు బ్రిటిషువారి నిజమనోకల్పనయే వెల్లడించుచున్నది. ఆ మాట నిశ్చయంగ అంతే కాదు, ఆ సంకల్పము చాలా త్వరలోనే నెరవేరవలెనని కూడా బ్రిటిషువారు కోరుచున్నారు. ప్రస్తుతం యీ సంకల్పమునకు ఒక్కటే ఆటంకం కలదు. అదేమంటే జాతీయ జనులు మనము యుద్ధంలో గా మీరితిరి. ఈ విధ్వంసకార్యమునకు ఏవిధమైన వ్యవహారాలంకరణమూ ప్రస్తుతం ఉండజాలదు. అన్నిటికీగాక మరొక ముఖ్య విషయంకూడా ఉంది. భారతజాతీయ నూతన రాజ్యాంగ విధానమును నిర్ణయించుటలో ఇప్పుడు యుద్ధములో తోడ్పడి సేవచేసినవారికి, ప్రభుత్వమువారికి సర్వదా స్థిరత్వంగల సేవచేసినవారిని, యుద్ధమునకై పోరాడిన సైనికులను మనము మరువకూడదు. వారి క్షేమలాభములనుకూడా భవిష్యద్రాజ్యాంగ విధానములో గమనించాలి. ఈ దేశములోని స్వదేశసంస్థానములున్నూ ఆ సంస్థానములలోని ప్రజలున్నూ మనతో ఎక్కువ కలసిమెలసి పనిచేశారు. ఆ సంస్థానాలకు అనేక ప్రమాణపత్రములను వ్రాసియిచ్చాము. కనుక వారివిషయంకూడా మనము మరువరాదు. అంతేగాక, యీ దేశంలోని అల్పసంఖ్యాక సంఘములవారు ఉత్తరోత్తర తమ క్షేమాభివృద్ధికై మమ్మల్ని నమ్ముకొనియున్నారు. కనుక, వారి క్షేమం కూడా ఆలోచించాలి కాని, దేశంలోని రెండు పెద్ద పక్షముల వారును సమాధానపడినదే తప్ప ఇప్పట్లో వెంటనే రాజకీయాభివృద్ధి ఏదిన్నీ సంభవించునని నాకు తోచుటలేదు."

మీరుచెప్పిన వాక్యాలను నేను తర్కించకుండానే మీ భావాలను తేటమాటలలో తిరిగి నేను యీ క్రింది విధంగా వివరిస్తున్నాను:

"భారత దేశంలో బ్రిటిషు పరిపాలన కట్టుదిట్టంగా సాగే నిమిత్తమై మేము తప్పనిసరి చేసినట్టియు, ఇతర రాజ్యాల వారితో మేము చేస్తున్న యుద్ధములో మాకు బాగా తోడ్పడి సమర్థంగా పోరాడుచున్నట్టియు భారతీయ సైనికులకు మేము అండగా నుండవలసి యున్నది. మేము స్వయంగా ప్రతిష్ఠించి కాపాడుచున్న స్వదేశ సంస్థానముల అధిపతులు అప్పుడప్పుడు తమ సంస్థానాలలోని ప్రజలయందున్న ఉద్దేశమును అణగదొక్కుచుండినప్పటికీ, అట్టి సంస్థానాధిపతులకు కూడా మేము అండగా ఉండాలి. దేశములోని అధిక సంఖ్యాక పక్షములవారు మా పరిపాలనాధికారము నధిక్కరింపబూనుకున్నప్పుడు వారి ధిక్కారమును అణచివేయుటకై యీ దేశములో ఉన్న అల్పసంఖ్యాక సంఘములవారి సహాయమును వినియోగించుకొనుచు, అందుకై వారిని పురిగొల్పుచున్నాము. కనుక అట్టి అల్పసంఖ్యాక సంఘములకు కూడా మేము అండగానుండవలసియున్నది. దేశములోని అధికసంఖ్యాకపక్షమువారు తమ పక్షంకుబడిని తమ ప్రాబల్యమును చలాయించెడి ప్రభుత్వమును నెలకొల్పినప్పటికి అందువల్ల కలిగే గొప్పవిశేషమైన మార్పు ఏమీ ఉండదు. హిందువులు మహమ్మదీయులు తమలో తాము సమాధానపడి ఒక ఒడంబడిక తయారుచేసికొని మా కప్పగించినప్పుడే తప్ప మేము మాచేతులలో ఉన్న అధికారమును మీకు ఒప్పజెప్పుము."

ఈ పేరాలలో మీరు వివరించిన సంకల్పాశయము క్రొత్త విషయముకాదు. ఈ విధంగా మీరు వాదించడం చాలా అధ్వాన్నముగా ఉంది. ఇప్పుడు నేను చెప్పెడి యీ అభిప్రాయం భారతీయ జనసామాన్యాభిప్రాయమై యున్నది. ఇటువంటి అధ్వాన్నస్థితిలో ఉన్నామనే విషయమును భారతీయులు మననంచేసిన పిమ్మట "ఇండియా వీడిపొండి" అనే మంత్రవాక్యం ఆవిర్భవించింది. ఈ దేశంలో అనదినం జరుగుచున్న విషయాలు చూచిన కొలదీ, నేను బాగా ఆలోచించి వ్రాసిన వ్యాసములలో నేను నిర్వచించిన "ఇండియా వీడిపొండి" అనే ప్రబోధవాక్యము చాలా సత్యమైనదని నానాటికి ఋజువవుచున్నది.

(6) ఇండియా వీడిపొండి అనే సూత్రవాక్యమును ఉపదేశించి ప్రారంభించినవారిని మీరు కేవలము సంఘబాహ్యులనుగా బహిష్కరించుట లేదని మీ ఉపన్యాసంవల్ల గ్రహించాను. అట్టివారు భారీమనస్సుగలవారనియే మీరు పరిగణిస్తున్నారు. అట్టివారు, వారిని ఆ విధంగానే గౌరవించండి వారుపదేశించిన సూత్రవాక్యమునకువారు చెప్పెడి భావార్థం సక్రమమైనదిగా స్వీకరించండి. అప్పుడు మీరు తప్పత్రోవత్రొక్కరు.

ఆగస్టు తీర్మాన ఉపసంహారణం

(7) క్రిప్సు సూచనలనుగూర్చి మీరు విస్తరించినపిమ్మట, 16వ పుటలోని మధ్య పేరాలో మీరు యీ క్రిందిరీతిగా అన్నారు:—

"ఇప్పుడు నిర్బంధవాసంలో ఉన్న నాయకులున్నూ విడుదలచేయవలెనని కోరడం వల్ల ప్రయోజనం లేదు. ప్రభుత్వాధికారులతో పోరాడుటకై వారు మూడవ కనుబరచుని దయచేసి వారి విడుదలవల్ల ప్రయోజనం లేదు. వారి చేతితోను సంప్రతించవలసిన పనిలేదు వారి అంతరాత్మను వారే అడిగి తెలుసుకోవాలి. "ఇండియా వీడిపొండి" అనే తీర్మానమును ఉపసంహరించుకొనుటయున్నూ చాలా భయంకరమైన ఫలితములు కన్పించిన ధోరణిని విడనాడుటయున్నూ యుక్తమూ అయుక్తమూ మున్ముందు తొలగగ వలసిన మూత్రత కార్యములను ప్రభుత్వమునకు తోడ్పడవలసినా అక్కరా లేదా అను విషయమును ఎవరికి వారే ఆలోచించి నిర్ణయించుకోవచ్చును."

తరిగి ఆ విషయమునే మీరు ప్రస్తావించుచు, 19వ పుటలోను 20వ పుటలోను యీ క్రిందిరీతిగా సెలవిచ్చియున్నారు:—

"ఒక ముఖ్యమైన శాఖవారు తటస్థంగా దూరంగా తొలగియున్నారు. అందులో చాలా గొప్ప మనోనిబ్బరమున్నూ సామర్థ్యమున్నూ ఉన్నదని నేను ఒప్పుకుంటాను. కాని, వారు అవలంబించుచున్న పద్ధతి యీ సమయంలో నిరర్థకమైన దనియు, నిష్ప్రయోజనమైనదనియు నేను చింతించుచున్నాను. అది ఆచరణీయమైనదియు కాదు. ఈ దేశమునకు వర్తించెడి వర్తమాన సమస్యలను, భావిసమస్యలను పరిష్కరించుటకు యీ పార్టీవారి సహాయము చేబడుట చాలా మంచినని కోరుచున్నాను.

సహాయనిరాకరణధోరణిని, నిరోధ పద్ధతిని ప్రముఖులు ఉపసంహరించుకొన్నట్లుగా నాకు స్పష్టంగా గోచరించినదనే తప్ప, 1942 ఆగస్టు 8 వ తేదీ తీర్మానమునకు కారకులైన వారిని విడుదల చేయవలసిన అగత్యము నాకు కన్పించుట లేదు. వారు అందు కొరకై ప్రాయశ్చిత్తములు చేసికొనుట కూడ ప్రయోజనం లేదు. నిరుపయోగకరమైన పద్ధతులను అనుసరించామనే విషయమును వారు గ్రహించాలి."

వర్కింగుకమిటీతో సమావేశం ఏర్పాటులభింపజెయ్యండి

(8) వ్యవహారవేత్తలైన మీరు, యోధాగ్రేసరులైన మీరు, ఇలా అభిప్రాయపడుట నాకు చాలా వింతగాఉంది వందలకొలది స్త్రీలు పురుషులుకలిసి సమావేశమై శ్రద్ధగా చర్చించి జాయింటుగా చేసిన తీర్మానమును ఎవరికివారు ప్రత్యేక అంతరంగిక మనన సమాలోచనలు చేసికొనుటవల్ల ఏరీతిగా ఉపసంహరింపగలరో మీరే చెప్పండి. జాయింటుగా పదిమంది చేసిన తీర్మానమును తిరిగి పదిమంది సమావేశమై చర్చించిన పిమ్మటనే ఉపసంహరించుకొనుటకు సాధ్యమగును. ప్రత్యేక వ్యక్తిగత అంతరాత్మ ప్రబోధములు, సర్వసభ్య సమావేశము జరిగిన పిమ్మటనే సంభవింపగలవుగాని, అంతకు పూర్వము అట్టివి అసంభవము నిర్బంధితుడైనవాడు తన అంతరాత్మను అనుసరించి ప్రవర్తించుటను స్వతంత్రుడా? అట్టి నిర్బంధితుడు తన ఆత్మాభిప్రాయ స్వాతంత్ర్యమును అనుసరించి ప్రవర్తింపవలెనని కోరుట ధర్మమేనా?

(9) కాంగ్రెసు సంస్థకు ప్రతినిధులైనవారు చాలా "భారీ మనస్సు గలవారనిన్నీ సమరులనిన్నీ మీరు పెలవిచ్చియున్నారు. కాని, వారు అనుసరించిన పద్ధతి నిరర్థకమైన అనాచరణీయమైన"దంభాయని మీరే గర్హించియున్నారు. ఈ రెండవ వాక్యం మొదటివాక్యాన్ని రద్దుచేయడంలేదా? సమర్థులైనవారున్నూ, పెద్ద ఊహాలు కలవారున్నూ, ఒక్కొక్కప్పుడు తప్పుకార్యములు చేయవచ్చు కాని అటువంటివారి వ్యవహారపద్ధతులు "వ్యర్థమైన, అనాచరణీయమైన" పద్ధతులనే మాట నేనెప్పుడు అనగా వినలేదు. అటువంటి కాంగ్రెసునాయకులు, దేశములోని కోట్లకొలది ప్రజల తరఫున ప్రతినిధులై యున్నప్పుడు మీ అభిప్రాయం నిర్ణయించక పూర్వం అట్టివారితో వ్యవహార సాధక బాధకములను సమగ్రంగా చర్చించుట మీపనికాదా? నిరాయుధులైన స్త్రీలను పురుషులను జెయిళ్ళలోనుంచి విడిచిపెట్టుటకు మీరు భయపడుచున్నారు కదా. సర్వ బలసంపన్నమైన ప్రభుత్వమున కట్టి భయము ఉండవచ్చునా? జెయిళ్ళలో ఉన్న ఈ స్త్రీలకు పురుషులకు నిరాయుధులైన స్త్రీలు పురుషులే దేశములో అనచరులుగా అంగబలముగా నున్నారు. అదిన్నిగాక, యీ నిర్బంధితులందరూ అహింసావ్రత దీక్షా తత్పరులైనవారు ఇటువంటివారిని విడిచిపెట్టుటకు మీరేల భయపడవలెను? కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులతో సంప్రతించుటకై వారి నూతనభావములను గ్రహించుటకై నాకు వారితో సమావేశావకాశము నొసంగుటకు మీరేల సంకోచించవలెను?

(10) "ఇండియా వీడిపొండి" అనే అనే తీర్మానమును చేయుటవల్ల చాలా ఘోరమైన ఫలితములు సంభవించినవని మీరు అన్నారు. దేశములో జరిగిన అల్లరులకన్నిటికి "కాంగ్రెసువారిదే బాధ్యత" అను ఫిగుతో గవర్నమెంటువారు ప్రకటించిన గ్రంథానికి జవాబుగా నేను వ్రాసిన లేఖలో విషయములన్నియు సవిస్తరంగా విశదీకరించి యుంటిని ఆ గవర్నమెంటు ప్రకటించిన అ గ్రంథమును, అందుకు నేను వ్రాసిన జవాబును ఇంతవరకు మీరు చదివియుండని యెడల చదువగోరుచున్నాను. నా ఉపన్యాసములను పరిక్షించు కమిటీ సభ్యుల యుపన్యాసములను శ్రద్ధగా పరిశీలించేవరకు గవర్నమెంటువారు వేచియుండిన యెడల, అది చారిత్రాపరాధం అంతా మరొకరీతిగా ఉండేది.

(11) మీ వైస్రాయి కార్యవర్గములలోని వారందరూ చాలా వరకు భారతీయులే యని మీరు గొప్పగా వక్కాణించియున్నారు. ఆ మాట నిజమే. వారు భారతీయులైనంత మాత్రమున భారత ప్రజల ప్రతినిధులు కాజాలరు. భారతీయులైతే ఎంతో వారుకూడా అంతే భారతీయుడు కాకపోయినప్పటికి భారతదేశ ప్రజలచే ఎన్నుకోబడినవాడయినట్లయితే యీ భారతీయ కార్యవర్గ సభ్యులకంటె అట్టి భారతీయుడు సరియైన ప్రజాప్రతినిధిగా ఉండగలడు. భారతదేశప్రజలచే ఎన్నుకోబడని వాడైనప్పటికి, అటువంటి భారతీయుడు చాలా గొప్పవాడైనప్పటికి, భారతదేశప్రభుత్వానికి అధిపతియైనప్పటికి, అది ప్రజలకు తృప్తికరమైన విషయంకాదు.

భారతీయసైనికులు స్వచ్ఛందసైనికులు కారు

(12) భారతీయ పటాలములలోచేరిన సైనికులు వారియంతట వారు సైన్యంలో చేరుట కుద్యుక్తులైవచ్చిన "ఐచ్ఛికభటులని" మీరుకూడా అన్నారు. తరచుగా చెప్పబడే సారబాటుమాటనే మీరుకూడా అన్నారు. సైన్యంలో సేవచేసి బ్రదుకదలచిన వానికదియే జీవనోపాధి. అటువంటి వాడు తనకక్కడ సరియైన జీతం బత్తెం దొరికితే, అక్కడచేరి పనిచేస్తాడు. భారతీయ సైనికుడు సైన్యంలోచేరి పనిచేయడంకంటె భిన్నమైన పద్ధతిగా సైన్యంలో చేరడమే "ఐచ్ఛిక సైనిక సేవ" యనిపించుకొనుచున్నది. జలియన్వాలాబాగువద్ద సైనికాధికారి ఆజ్ఞల ననుసరించిన సైనికులందరూ ఐచ్ఛిక భటులేనా! ఇప్పుడు ఇండియానుంచి అనేక యుద్ధరంగాలకు గొంపోబడినట్టియు, అక్కడ అప్రతిమాన సాహసములను చూపించుచున్నట్టియు భారతీయ సైనికులు తమ అధికారులైన బ్రిటిషువారి ఉత్తరువు అయితే, తమ స్వదేశీయులను భారతీయులమీదనే తమతుపాకులను బారుచేసి గురిపెట్టకుండా కాలుస్తారు. అటువంటి సైనికులనందరినీ, "ఐచ్ఛిక స్వచ్ఛందభటులు" అనే గౌరవనామంతో పిలువదగునా?

నిర్బంధంలోఉన్న నాయకులను వైస్రాయి కలిసికొని మాట్లాడాలి

(13) మీరు యావద్భారతదేశం వినూనంవాద సంచారం చేస్తున్నారు లెంగాలులో తెనుమంవల్ల శిష్యాకష్టులైన వారి మధ్య తిరుగుటకు కూడా మీరు సంకోచించుట లేదు ఈసంచార కార్యక్రమంలో మీ రొకసారి మధ్యమార్గంగా విమానమునుండి అహమ్మదు నగరంలో దిగి ఆగాఖానుమందిరం వద్దకు దిగి, నిర్బంధితులైయున్న వారి హృదయములను పరిశోధించి చూడగోరుచున్నాను. ఇండియాలోని బ్రిటిషుప్రభుత్వ విధానమునకు మేమెంత విముఖులైనప్పటికీ మేము మిత్రులకు ఫాసిజమును, నాజీజమును, జపానీయమును నగువానినిప్రతిఘటించి పోరాడుటలో మీకు మేము చాలాసహాయం చేస్తాము.

(14) ఫిబ్రవరి 25 వ తేదీని మీరు వ్రాసిన ఉత్తరమును ఇక ప్రస్తావిస్తాను మాచిజ్ఞాపనలకు ప్రత్యుత్తరములు వచ్చినవని మిగిలిన నిర్బంధ ప్రవానులకు నోటీసులు చేరినవి నాకువచ్చినజాబు చాలా హేళనగావున్నది మీరాజాబుకివచ్చిన జవాబు అవమానకరముగా నున్నది కేంద్రశాసన సభలో అడిగినప్రశ్నలకు హోంమెంబరు చెప్పినసమాధానముచూచినచో మాకువచ్చిన సమాధానములు సరియైన ప్రత్యుత్తరములే గా పనితో చున్నవి. నేరారోపణల పునర్విమర్శచేయు సరియైన తరుణము రాలేదని ఆయన చెప్పినాడు, నిర్బంధితులవద్దనుండి తమకు రావలసిన విన్నపముల మాత్రమే ప్రభుత్వమువారు తెప్పించుకొనుచున్నారని చెప్పియుండెను, నేరవిచారణ లేకుండా ఏకార్యవర్గమువారూ ఈ నిర్బంధితుల నిప్పుడు కారాగారముల కెరవేసినారో అట్టినిర్బంధితులు ప్రభుత్వంవారు జారీచేసిననోటీసులకు సమాధానములు పంపినపుడు, ఈ విన్నపములను ఆ పుద్యోగులే విచారించుట ఒక నాటకముగా నున్నది. ఇదంతా బయటివారు విని ఆనందించటానికి వారే మెప్పు సంపాదించటానికే గాని నిర్బంధితులకు న్యాయము కలుగజేయవలెననే కోర్కె మచ్చుకైనా లేదు.

మీరాబాయి నిర్బంధం

నా అభిప్రాయాలు ప్రభుత్వమువారెరుగుదురు. నేను చాలాఅపాధ్యాయుడు మనిషినని అనుకోవచ్చు. అది కేవలము తప్పు. దానికి నేనధిక్షేపింతును. అయితే మీరాబాయి మాలేమి. ఆమె ఒక అడ్మిరల్ కుమార్తె అతడి సముద్రప్రాంతాలలోనే పనిచేశాడు. కాని ఆమె సుఖజీవితమును వర్జించి నాతో అవస్థలు పడుతూ వుండాలని కోరుకుని వచ్చింది. తల్లి తండ్రులు అశీర్వదించారు. ప్రజాసేవకే ఆమె జీవితాన్ని అర్పణచేసింది. బరిస్నాలో అజ్ఞానబంధనమున పడియున్న ప్రజలదురవస్థల గ్రహించుటకై నా ఆజ్ఞానుసారము ఆమె అచటికేగెను. ఏగంటకొగంట జపాను దండయాత్రకు ప్రభుత్వము వారెరుదు చూచుచుండిరి. అనేక రికార్డులను అక్కడనుంచి తీసుకొనిపోవుటకు లేదా నిర్మూలించుటకు ఆలోచించుచుండిరి. శ్రీ మీరాబాయి కటక్ వద్దచచ్చారు విమానాశ్రయంలో మకాంచేసింది. ఆమెచేసిన సహాయాన్ని అచటి సైనికాధికారి ప్రశంసించాడు. తరువాత ఆమె ఢిల్లీ జైళ్ళి సర్ ఆలన్ హారుట్లీ సేనానితోనూ, మౌల్సన్ వర్తు సేనానితోనూ మాట్లాడింది. ఆమె చేస్తున్నపనికి వారు ఉభయులూ సంతోషించి స్వజాతీయ స్త్రీ అయినందుకు స్వాగతమిచ్చారు అట్టి ఆమెను నిర్బంధించటానికి కారణం నాతో చెలిమియే అని తోస్తోంది. కాబట్టి ఆమెను వెంటనే మీరు చూచి, విడుదల చేయించవలసిందని కోరుచున్నాను. ఆమె శరీరభాగ తగ్గడంకోసం నా కోర్కెననుసరించి కర్నెల్ సింకాక్సును ప్రభుత్వం పంపించారు. ఆమె బాగ నివారణ కాలేదు. నిర్బంధ ప్రవాసంవల్ల ఆమె శరీరగతి పూర్తిగా దుర్బలమవటం చాలాఘోరం మీరా బాయిగారి విషయం నేను ప్రత్యేకంగా పేర్కొనుటకు కారణము ఆమె నిర్బంధము కేవలం అధర్మమే అనిశలంచుటవల్లనే.

నేను అనుకొన్న దానికన్న దీర్ఘంగా వుత్తరం విస్తరించినందులకు క్షమాపణ గోరుచున్నాను. ఈ వుత్తరం చాలా స్వీయ విషయాలతోను, అధికార లాంఛనాలు లేకుండానున్నాను. నా మిత్రులవద్ద నాకుండే భావములు ఈ విధంగానే పరిణమిస్తూ వుంటాయి. నేను కల్ల కపటములేక, మనసులోవున్న దంతయు వ్రాసితిని. మీ వుత్తరము, వుపన్యాసమును ఈ లేఖకు కారణభూతములైనయి ఇంగ్లండు, ఇండియా, యావత్తు ప్రపంచ నిమిత్తమై మీ వుపన్యాసమునకు జవాబుగా దీన్ని వ్రాశాను,

కొన్ని సంవత్సరాలక్రిందట దక్షిణాఫ్రికాలో టాల్‌స్టాయి ఆశ్రమములోని బాల బాలికలకు నేను పాఠాలు చెబుతూన్నపుడు వార్ధ్వవర్తు వ్రాసిన "నిశ్చింతయోధుని నిజలక్షణములు" అనే పద్యాన్ని పాఠంచెప్పాను. అది స్ఫురణకు వస్తోంది. అటువంటి యోధాగ్రేసరులుగ మీరు గూడా వ్యవహరించటం నాకు చాలాసంతోషదాయకం. ఈ మహాసంగ్రామం కేవలం పశువుల పరీక్షగా పరిణమించినట్లయితే అక్షరాజ్యాలకు, మిత్రరాజ్యాలకు వ్యత్యాసము వుండదు.

సం॥ ఎం. కె. గాంధి,

* * *

వైస్రాయి జవాబు

మార్చి 28 వ తేదీన రాజప్రతినిధి మహాత్ముని క్రీస్తుజాబు వ్రాసెను.

ప్రియమైన గాంధీజీ,

మార్చి 9 వ తేదీన తాము వ్రాసిన జాబు చేరినది. కామన్సుసభలో వచ్చిన ప్రశ్నలకు జట్లకు ఇచ్చిన సమాధానముల సందర్భమున మీరుగావించిన ఆక్షేపణలకు హోంసెక్రటరీ మీకు వేరుగా వ్రాయగలడు. శ్రీమతి కస్తూరిబాయి సుస్తీ ఎడ భారతప్రభుత్వము నిర్దాక్షిణ్యముగ నండిరను అభిప్రాయము తమకు కలిగినందుకు నే నెంతయు వగచుచున్నాను. ఇక శ్రీ మీరాబాయి విషయము, తాము చెప్పిన దానిపై పునః పరిశీలించబడును. దీర్ఘవాదోపవాదములవల్ల ప్రయోజనము వుండదనుకొందును. అందువల్ల మీరు దెల్పిన యంశముల విశదముగ చర్చించదను. అయిన, తమ నిర్బంధకారణములను, భారత భవిష్యత్తు సందర్భమునను స్పష్టముగ నే ననుకొనుదానిని తెలుపుట ఉత్తమమని తలంతును.

భారతదేశమునకు స్వపరిపాలనము నొసంగుటకును, ప్రధానకక్షులు సంప్రదించి నిర్మించిన రాజ్యాంగవిధానము నమలు జరుపుటకును బ్రిటిషుప్రభుత్వము గావించిన ప్రతిపాదనలు క్రిప్సు తెచ్చియుండెను. నేను దానితో పూర్తిగా ఏకీభవించుచున్నానని మీరు వేరుగ చెప్ప బనిలేదు భారతదేశమును సంక్షోభములో దింపకుండా ఆ ప్రతిపాదనల నమలు జరుపు మార్గమునకై అన్వేషించుచుందును. సక్రమపరిష్కారమునకు బహు వివేకము, స్నేహార్ద్రభావము, రాజీ చేసుకొనవలెనను తలంపు అవసరము. ఉత్తమవాయకత్వముతో ఒకపరిష్కారము సాధ్యమగునని విశ్వసించుచున్నాను.

ఈలోపున చేయవలసిన దెంతయో యున్నది ముఖ్యముగ ఆర్థికరంగమున గంపెడంత యున్నది. ఆధునిక ప్రపంచమున భారతదేశము అర్హమగుస్థానము నాక్రమించుటకు తగిన సన్నాహములు లోనర్చవలెను. మాట్పునకు ఒకబడి అడివర కెన్నడును తొక్కని పుంతలపడిపోవలసి వచ్చును. ప్రజలజీవన ప్రమాణమును హెచ్చింపవలెను. దానికి రాజకీయములకు సంబంధము లేనుగదా. అదియే ప్రతిష్టంభనపరిష్కారమునకు దారిచేయవచ్చునుగూడా. కాని అంతవరకు అది ఆగుటకు వీలులేదు. అనేక సూక్ష్మ సమస్యలు వుత్పన్నము గాగలవు. ఏతత్ పరిష్కారమునకు భారతీయప్రతినిధి ప్రత్యుత్పన్నము గావలసియుండును. ఇతర ప్రపంచముతో సంబంధము లేకుండ భారతదేశము సాధింపగలదను కొనరాదు. బ్రిటను సహాయము లేకుండాగాని, అనుభవజ్ఞులను పాలకుల అండ లేకుండాగాని భారతదేశము భావిసమస్యల నెదుర్కొనలేదు. ఇందు కన్నిపార్టీలవారును స్వాతంత్ర్యలక్ష్యమును దరిజేరు సంకల్పముతో నే తోడ్పడవచ్చును.

స్వపరిపాలనమునకు, భారతాభ్యుదయమునకు కాంగ్రెసుపైఖరి సంకోచముగలేక పోవుటయేగాక కంటకముగ నున్నదని నివేదించుటకు విచారించుచున్నాను. అక్షరాజ్యములకు మిత్రరాజ్యములకు జరుగు నీ సమరమున మిత్రరాజ్యవిజయము భారతదేశమునకు ఎంత అవసరమైనదియు మీ రెరుగనిది కాదు. కాంగ్రెసుకార్యసంఘమువారు సహకార మొసంగ నిరాకరించిరి. కాంగ్రెసుమంత్రుల రాజీనామా నిప్పించిరి. దేశపాలనమున జోక్యము కలిగించుకొన మని భీష్మించుకొనిరి. యుద్ధయత్నములదరి చేరరాదని రి. ఎన్నడూ కనివిని ఎరుగని ముప్పు భారత దేశమునకు రాగున్నవేళ, జపాను దండయాత్ర భయము సార్థకమగునను సమయమున బ్రిటిషువారు భారతదేశమునుండి దయచేయవలెనని కాంగ్రెసు తీర్మానించినది. శత్రు దండయాత్ర నెదుర్కొనుటకు సరిహద్దున మాసామర్థ్యము నిది కుంటుపరచదని ఎవ్వరు అనలేరు. వెంటనే బ్రిటిషువారు ఒక్క పురుగైనా లేకుండా భారతదేశమునుంచి ఓడలనెక్కుచో భారతసమస్య లన్నియు పరిష్కారము గాగలవన్న నాకు నమ్మకము కలుగుటలేదు.

శత్రువునకు బుద్ధిపూర్వకముగ దోవ్వడుటకు మీరుగాని కాంగ్రెసువారుగాని కార్యమునకు గడంగినారని నేను నిందింపను. గాంధీగారు! మీరు అతి కుశాగ్రబుద్ధులుగదా! యుద్ధక్రమమునకు ఆగస్టుతీర్మాన ఫలితములు అడ్డురాగలవని మీ రెరుగరా! మీకు తెలియని విషయమా! భారత సరిహద్దులను మేము రక్షింపలేమని గూడా, మా సామర్థ్యమును మీరు శంకించినరనియు, మాయందు మీకు విశ్వాసము పోయినదనియు నాకు స్పష్టమైనది. మా ఇక్కట్లను సందు చేసుకొని రాజకీయముగ లాభమందవలదనుటయు సువిదితము. భారతదేశక్షేమమునకు, భద్రతకు బాధ్యులగువారెవరుగాని వేరు విధముగ వర్తించియుండరు. తీర్మాన ప్రతిపాదకుల అరెస్టుచేయక యుండలేదు. ఇక జరిగిన అల్లరులకు బాధ్యతకూట-నే నాతరి సర్వసేనానిగ నంటినని తమకు విదితమే గదా! బర్లాసరిహద్దుకుపోవు నా ముఖ్యమైన రహదార్లను కాంగ్రెసుపాలకులు ఛేదించిరి. కాంగ్రెసుపేరును ఊతచేసుకొని, కాంగ్రెసు పతాకమును చేబూని ఈ కార్యములు సాధించిరి. అందువల్ల కాంగ్రెసు ఏపాపము ఎరుగదన్న నేనంగీకరించలేను. మీప్రతిభ, మీ అనుభూతిసంతయు వినియోగించి సింహావలోకనము గావించినచో మీ పద్ధతివల్ల రానున్న ఫలితములు మీకు తెలియవని నే ననుకొనను. కాంగ్రెసు గావించిన కార్యమే భారతావని యంతటినిజానుభవ మని అన్నచో అంతకన్నా నమ్మలేను. భారతదేశమందలి అధిక సంఖ్యాకులగు ప్రజలు కాంగ్రెసు సహాయ నిరాకరణముతో ఏకీభవింతురని తలపను.

ముక్తసరిగా చెప్పవలె ననిన, సహకారముతో పనిచేసిన త్వరలో భారత ఆర్థికసమస్యల మనము పరిష్కరింప గలమనియు, భారత స్వపరిపాలనా మార్గమున చాలదూరము పోగలమనియు నమ్ముచున్నాను.

సహాయ నిరాకరణమును విడనాడుచో భారత శ్రేయమునకు కాంగ్రెసు మహోపకార మొనర్చగలదని విశ్వసింతును. హృదయపూర్వకముగ ఇతర పార్టీలతోనూ, బ్రిటిషువారితోనూ చేతులుకలిపి, భారత ఆర్థిక, రాజకీయాభ్యుదయమునకు కృషి చేయదగును. ఇది అనూతనముగ, హఠాత్తుగ గాక ఓర్పుగలిగి, క్రమముగ కృషి చేసిన కరతలామలకము గాగలదు. అట్టి అరిచ్చిన్న సహకారమును మీరు వచించి, హితవాసంగుచో భారతదేశమునకు మీరు ఎనలేనిసేవ చేసినవారగుదురు.

భారతదేశమునకు నేనును విశ్వసనీయమగు స్నేహితుడనని వచింతును. భారత శ్రేయము నత్యంతము నభిలషింతును. అందులకై ఈ సంగ్రామము విజయాంతమగుటకు ఈలోపున నాసర్వదృష్టుల కేంద్రీకరింతును. అది నా విధియందును. యుద్ధానంతరము భారతాభ్యుదయమును కాంక్షింతును. ఈ కార్యమున భారతీయులనేకులు తోడ్పడగలరను ధీమా నాకున్నది.

మీ విశ్వసనీయుడు

(సం.) వేవెల్.

మహాత్ముని సమాధానం

నిర్బంధావాసము, ఏప్రిల్ 9:

ప్రియమిత్రమా!

మీర

గొప్పరకం గడియారాలు



బ్రాయస్ అండ్ ఎవర్ ఫ్రెండ్లీ స్వయం హెచ్చరింపు. చేతి గడియారములు. 3 సంవత్సరాల గ్యారంటీ. క్రోమియంతేలు. సుందరమైన లేత నలుదరలను చేతిగడియారము రూ. 14-8. మేలురకము రూ 16-8. స్త్రీలవైజు రూ 18. రోల్డు గోల్డు రూ 22. శబ్దంలేనివి రూ 25. మేలురకం రూ 30. రోల్డుగోల్డు 10జతలు రూ 35. మేలురకం రూ 38. పోస్టేజి అ.10 వరు. పై 2 గడియారాలకు వడ్డీచు రం. స్టాంపులోపంపితే సేవకులపంపబడును.

H, DAVID & Co,
(A, M,) Post Box No, 11424,
Calcutta,

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించునని వో. మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును. మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు. శ్వాస వాసనవేయును. రుచి తప్పును. అపానవాయువు కిద్ధవించును. తలలిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట కసహ్యముగాను, దుర్వాసన వేయుచు, దీర్ఘరోగవాతస్తులగుదురు. ప్రతివారు మీ వద్ద నుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ కుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల ఔషధమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి సేవించుడు. CARTER 40 H

రు. 2,00,000 సంపాదించెను

అత్యద్భుత పరిశోధన

చిత్రమైన ఉంగరము

నహాన్ జిల్లామేజస్ట్రేటు శ్రీ వై. డి. పూరిగారిచే ఎక్కువగా కొనియాడబడినది

విచిత్రమైన మానసిక శక్తి ప్రభావమున ఈ ఉంగరము తయారు చేయబడినది. దీనివలన ఎక్కువ చిత్రమైన పనులు నెరవేరును. దీనిని ధరించినవారికి ఎంతటి దుస్సాధ్యమైన వస్తువునను లభించును, వివిధ రకముల రోగములు, అపాయముల బారినుండి కాపాడును. గ్రహదోషము పుండదు. ఎంతటి కఠిన హృదయులైనను మరుక వశులగుదురు. కోర్టు వ్యవహారము, పదవియు, ధనార్జనమున్నగు కార్యములలో జయము చేకూరును. అని ఇది యనవేల అంతరక్షుని వలె పనిచేయును, ఒకసారి వాడిని అద్భుత ప్రభావమును కన్నులార చూచుడు. ఖరీదు రు 1-15-0, ప్యాకింగు, పోస్టేజి అ॥ 13

మూడు ఉంగరముల ఖరీదు రు 5/- 2 ఖరీదు రు 18/- మాత్రమే. గుణము లేదని రుజువుచేసిన డబ్బు వాపసుచేయబడును.

మోసపోవారిరిపోర్టులు

వెంటి. ధనమును ధరలను గురించి మేము క్రమముగా ప్రచురించుచుండు మానవారి రిపోర్టుల సహాయమున పాటియాల సంస్థానములో నేటు శంభునాథ శ్రీ కృష్ణగారు రెండు లక్షల రూపాయలు సంపాదించిరి. ఖరీదు రు 101/- లాభములో మూటికి 10 వంతు యిచ్చెదమని వాగ్దానము చేసినవారికి ఖరీదు రు 16-4-0 మాత్రమే. 5(2-57)

EASTERN ARTS ACADEMY,
P. B. 233. LAHORE.

ధర్మచక్రము

[నవల]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

ప్రథమాధ్యాయము

అది కౌశలరాజ్యము. విజయపుర మంతేయు నిశ్శబ్దముగా నున్నది. నలుదెసల నున్న పర్వతముల మీద నున్న మందిరములలో రక్షకభటులు కూడ మ్రోగన్ను పెట్టుచున్నారు. ఆ కౌశలమునందు పల్లనిమబ్బులు జడివలె వీయబోసికొని జనతిరిగిన వజ్రాల్రివలె నయనవక్త్రకాంతి గోదారిపనిచ్చుటలేదు. జాన్లకొండలను పొదివి పట్టుకున్నటు జలధరాంధకారేందిర విజృంభించెను. ఆ కటికచీకటిలో నిక్కి రాజనగరు, యిని విహారములు, ఇది నాగార్జునకొండ, ఇది కొండపైని రాజనగరు, ఇవి పశ్చిమద్వారము, ఇవట శివగోమహారాణి వంటి స్త్రీమొక్క రసాస్యాజ్ఞచేత వినగ్రుడైన రక్షకభటుడు ద్వారము తెరచుట, ఆ పర్వతోపరిద్వారమునుండి స్నిగ్ధసోపానముల వెంట నామహారాణి కృష్ణతేవుగారి దరిట ఏమియు కనిపించుటలేదు. ఆమె రేవునందు సూటిగా దిగక, పశ్చిమాభిముఖముగా చాల ఎగువకుపోయిను ఆపలే నిర్జనమైయున్న ఆ స్థలమున్చట మరియు నిర్జనముగా నయ్యెను. ఆనాడు రేవునందొక్క పడవయులేదు. తూర్పుదెసనుండి వచ్చు కృష్ణాతటిని యచట కొంత పేర దక్షిణముగా ప్రవహించి, మరల మలుపుతిరిగి, పర్వత పశ్చిమభాగము వెంట నుత్తరాభిముఖముగాపోయి విజయపుర స్వస్థములు దాటినతరువాత వాయవ్యదిశగా ప్రవహించుచున్నది. నాగార్జునకొండ శిఖర కృష్ణాతటాని మలుపుతిరిగినచోట నామహారాణి నిలచెను. ఆమెయొక్క దుర్తుకయేకాదు, వంట నొక పరిచారికయునుండెను ఆపరిచారిక చెక్కుముకిరాయి గీసి మిణుగురు పురుగు మెరసినంతటి మాత్రపు వెలుగు కలిగించెను. ఒక్క నిమేషములో కృష్ణానదిలోనుండి యట్టి మెరుపే మరియొకటి కలిగెను. వా రచ్చటనే నిలుచుండిరి. ఓహో చమత్కారము! పరమమైన గాఢాంధకారములో వెలుగుచేకల జ్యోతిస్తారతమ్యము పెరసర్వడి వినవీని యొక గభీర జంఘామధ్యమున నొక సన్నని సర్వడి చారవచేసికొని ప్రత్యేకముగా వినిపించుట, వెలకువతో నీటిలో పడి కలగకుండ నెమ్మదిగాతీసిన వెల్లజాగ్రత్తయైన కదలికవలన కొలగిన నీటి పనల చిటుసర్వడి వారి చెవులు గుర్తుపట్టెను. శిశువుకు పడవపలె చేసిన యొక నల్లని చీరతొద్ద, అందునుండి ఇద్దరు వ్యక్తులు దిగి యొడ్డునకువచ్చుట, వచ్చిన యొక వ్యక్తిచేతిలో నొక పసికూన చెత్రుకందు పెట్టిన సన్నని కేక. ఆకేక సర్వడిని గాలి తరగల మీద దొరలిపోకుండ నా వ్యక్తి క్రమ్ముకున్న రుప్పటి అదృష్టవశమున వాయువు కృష్ణ కెదురు పోవుచుండెను. ధ్వని యుత్తరాభిముఖముగా ప్రసరించదు. ఎగువకును పోదు ఆ పుట్టిన సన్నని ధ్వని తరంగ మచ్చటనే స్తంభించినట్లుండెను, రాణి చెయిచాపెను. ఆ వ్యక్తి శిశువును రాణిచేతిలో నిడుటకు జాగు చేసెను. రాణి తన చేతిలోనున్న బంగరు నాణెముల సంచి చేతి కందియ బోయెను. ఆ వ్యక్తి యిట్లనెను. 'ఆయమ్మ ధనము కోసముకాదు. ఈ బిడ్డ నాబిడ్డకాదు. నేను నా బిడ్డయని చూచుకొనునంత స్థైర్యము నాకులేదు. సంపుసంత కటికతనములేదు. నా బిడ్డ నేమి చేసెదవో చెప్పుడు. నా బిడ్డను మరల నన్ను చూడనిత్తువా. నేను నేరుగా చూడలేను. నేను చూచుటకు నీవే సాయపడవలెను' అని యేడ్వ నారంభించెను. ఆ రాణికి ప్రతి నిమేషమునట ముండ్లమీద నుండినట్లుండెను. మాటలు పెకిలిపోయిన కొలదికొలదు విశ్వసింపరానిది ఆ మెకు ద్వేగ మెక్కువాయెను. అంత దూరమువచ్చి శిశువును వదలలేని ఆతల్లి ప్రతికూటకు రాణి యంగీకారమే చూపెను. చివరకు ఏడాడిపోయిన తరువాత రహస్యగోపనమున చిత్రము కలగచో మహా సేనాపతి మహాబలవర మహాస్కంధ సేనానాయకుడు చక్రవర్తి అగ్రసోదరి యైన శాంతిశ్రీ దేవిభర్త. ఆయన పూగిగా స్థాధిపతి ఆయన సౌధము శిథిలము కాని ఒక్కటే యొక్కటైన బౌద్ధ విహారముప్రక్క నున్నది. శాతవాహనులు సనాతన ధర్మాభిమానులవారైనను బౌద్ధమతమును పోషించుదురనే వచ్చిరి. విజయపురి పశ్చిమదిక్కున కృష్ణానది నానుకొనియున్న గోళి నాగార్జునకొండ యని పేరు వచ్చుటకు శాతవాహనులు ఆచార్య నాగార్జునకు అచ్చట విహారము నిర్మించియిచ్చుటయే కారణము. కాని, శాతవాహనుల రాజ్యము శిథిలమై యిక్ష్వాకువంశస్వామి శాంతమూలుడు బౌద్ధమతమును దండించెను. శాంతమూలునినాడు బౌద్ధభిక్షువు లణగద్రొక్కబడిరి. విహారములు శిథిలము లాయెను. స్తూపములు ధ్వంసితములాయెను. శ్రీశాంతిశ్రీ బౌద్ధమతాభిమానురాలు. కొంత రామెది బౌద్ధమత మనియే చెప్పకొందురు. కాని అది పైకి బొర్కని విషయము. తత్పౌనఃపునికమునం దున్న యాయొక్క విహారమే శాంతిమూలుని కోపాగ్ని కింధనము కానిది. ఆమెభర్త యైన మహాస్కంధుడు సుక్షత్రియుడు చక్రవర్తివలెనే బ్రాహ్మణ మతాభిమాని. ఆ యింట నానాడు మహోత్సవము జరిగెను. మహాస్కంధుడు బ్రాహ్మణులకు గోదానములు చేసెను. పసిండి నాణెములొసంగెను. ముత్తయిదువులకు చీరలుపంచిపెట్టెను. శాంతిశ్రీదేవి బౌద్ధభిక్షుకులకు తన విజయముతో కొత్తవారికి మద్రాకరణము చేయించెను. మరికొందరకు పూటబత్తెము లిచ్చెను. ఒకరిద్దరు శ్రమణులకు కానిశాటలు లిచ్చెను. ఆ సేనాపతి బౌద్ధమంతయు మహానందతరంగ డోలాయమానముగ నుండెను. వీరికి నాటి కిద్దరు పురుషసంతానము. పెద్దవానిపేరు విష్ణుశ్రీ. అతనికి పదియేండ్లు రెండవవాడు స్కందసాగరనాగుడు. ఆతని కేడేండ్లు మరల నిప్పటివరకు సంతానము లేదు. ఆకొడుకు లిద్దరును ఇక్ష్వాకు రాజవంశయోగ్యవారవాణశస్త్రాణధారులై సౌధముచుట్టునున్న మహోద్యానమున క్రీడాపరతంత్రులై దూసినయాకు దూయక, త్రుంచినపూవు త్రుంచక పరిచారికలచేత లాలింపబడుచుండిరి.

రాజాంతఃపురదూర ప్రాంగణ వీథియందు వేరొక చిన్నరాజసౌధ ముండెను. దానియందు రాచకళయు, సామాన్యమైన కవళికయు రెండును గోచరించుచుండెను. అది చక్రవర్తి శాంతిమూలుని ద్వితీయ సోదరి బ్రాహ్మశ్రీదేవిసౌధము. బ్రాహ్మశ్రీదేవి అప్సరస, నాతిస్థూల నాతికృశ. పొడుగరి. ఆమెనాసిక లవలీకిపాలమువు తొడిమ. ఆమె నేత్రములు ఒకరకపు సీతాకోక చిలుక పొడుగైన రెక్కలు. ఆమెఫాలము వేసినాటి కృష్ణానది యొడ్డునగల సన్నని ఇసుకపొరమీద గాలి వారిన సన్నని నొక్కులలో నొక నొక్కువంటిది. ఆమెకన్నుజొమలు రెండపలనుండి భ్రూమధ్యమున కలసుకొన్నవో యన్నట్లు నుబురులై మరునియమ్ము తుదియొక్కట్టువలె నుబురులై యుండెను. ఆమె సౌందర్యము విజయపురీ నేత్ర సరోజినీరాజన ప్రాయము. ఆమెసౌధము రాజసౌధముల కింతదూరముగా నుండుటకు కారణ మామె స్వతంత్రశీలము. మహామండలేశ్వరులు పలువురు మంది యామెయందు కాతుక శ్రీమతులైరి. ఆ బ్రాహ్మవారందరను నిరాకరించి యొక పండితుడైన దరిద్రక్షత్రియ యువకుని వరించెను. చక్రవర్తి యంగీకరించలేదు. శాంతిశ్రీ తుష్ణీంభావము వహించెను. మా శశ్రీ దేవి మాటకు వెలయేలేదు. ఆ క్షత్రియుడు మధుర సాహిత్య చక్రవర్తి. శాలివాహన సప్తశతి కంఠగతమైన వాడు. సుబంధు భాసుల కావ్యవిపాని. ప్రాకృత కవితారహస్య విజ్ఞాని. ఆంధ్రగాండ్రలో నందగాడు. అందుచేత తమ తీరికి తమ రాచరికపు గౌరవమునకు తగనివాడని నిరాకరించినను క్షత్రియుడు వంశజ్యవనుటచేత తుదకు చక్రవర్తి యంగీకరించెను. వారి సౌధము పట్టణ బాహ్యోద్యానగత మగుట కిది కారణము. బ్రాహ్మశ్రీ చక్రవర్తికంటె చిన్నది. శాంతిశ్రీ పెద్దది. చక్రవర్తి కప్పటికినలుబదియేండ్లవయస్సు. బ్రాహ్మశ్రీ ఇరువదియేండ్ల బాలిక శాంతిశ్రీదేవి చక్రవర్తికంటె రెండేండ్లు మాత్రమే పెద్ద. ఇక్ష్వాకులు చక్రవర్తులై అప్పటికి దైదేండ్లు కాలేదు. తత్పూర్వము శాతవాహనులకు సామంతులై యుండిరి. శాతవాహన చక్రవర్తి యజ్ఞశ్రీని పారశీకులు పులమావి రాజ్య మాక్రమించినతరువాత శాతవాహనులబలము తగ్గినదని తెలుసుకొని ఇక్ష్వాకురాజైన శాంతిమూలుడు విజృంభించి తన ప్రతాపముచేత పులమావిని దండించి చక్రవర్తి యాయెను శాంతిమూలునకు తన బావమరదియైన పూగీయ మహాస్కంధుని తోడు కలదు. మహాయోధులతో సంబంధము కలదు. పశ్చిమదేశమున వనవాస నగరాధిపతులైన చతురంగబలములతో సంబంధము కలదు. కదంబులతో చుట్టరికములు కలవు. ఈ చుట్టరికముల బలముచేతనూ, తన ప్రతాపధౌరంధర్యముచేతనూ శాంతిమూలుడు నాలుగేండ్లక్రిందటనే దక్షిణాపథసామ్రాజ్యాధిపతి యాయెను శాంతిమూలుడు చక్రవర్తి కాకపూర్వమైనచో బ్రాహ్మశ్రీ జీవితయౌవనాహమంగీకృతమయ్యెడిదేమో!

ఈ బ్రాహ్మశ్రీ యింటకూడ మహోత్సవము వెలరేగెను. బ్రాహ్మణుల వేదాధ్యయనము మధురమధుర బంధురనినాద విధుర విధురగీతీపరి మంజుల మయ్యెను. ఆ యింట దాసుల విరివి కనుపించలేదు తోరణములపచ్చన తీర్చినరంగవల్లులగుచ్చట పట్టణప్రకనిపండితుల కవితాగోష్ఠి యచ్చటి యుత్సవ మేతాదృగాకారము వహించెను. మహారాజసౌధముల సమీపదేశస్థమై రాజసౌధముకంటె రమ్యతరమై బంగారు బొమిడికములతో పౌధదేహళీ ద్వారశోభిత పరిపీతమై శ్రీపార్వతీయ దేశము చూరయిచ్చెడు నానావర్ణములగు పూలరాశుల శోభయంతయు విరబిమ్ముకొన మహాసౌధము కలదు. అది మహాసేనాపతి మహాబలవర మహాదండనాయక స్కంధవిశాఖ నాగమహాభోజుగారిది. ఈయన చక్రవర్తియల్లుడు. చక్రవర్తికుమార్తె పేరుకూడ శాంతిశ్రీయే. చక్రవర్తి సోదరియైన శాంతిశ్రీ నుండి యీమెను వేరుగా తెలిసికొనుటకు అడవి శాంతిశ్రీ యందురు ఈ అడవి శాంతిశ్రీ యన్నపేరు చక్రవర్తి సోదరి శాంతిశ్రీదేవి కొంచెము పంపాసముగా చేయు ప్రసంగములవలన వచ్చినది. అడవి శాంతిశ్రీ చక్రవర్తికి చక్రవర్తి కొకమునుపు పుట్టిన బిడ్డ. ఆమెకు పాతికయేండ్ల వయస్సు. ఆమెభర్తను ధనకరాష్ట్రాధిపతి యందురు. ఈ ధనకరాష్ట్రి మెట్టచుట్టు నున్నదో ఎవ్వరికిని తెలియదు. మహాదండనాయకుని హితులుమాత్రము ఇది ధాన్యకటక మందురు. వారియెదుట నందరును ముఖారము వహించినను మొగము చాటైనంతసె ఇట్లందురు 'ఈ ధాన్యకటక మెచ్చటిది? శాతవాహనులదేనా? ఈయన యజ్ఞశ్రీకుమారుడు కాబోలు. అయినచో నాంధ్రసామ్రాజ్యచక్రవర్తియే' అని.

ఈ పరిహాసములకు వారిలోవారే యిట్టి సమాధానము చెప్పుకొందురు. 'అవును. ఆంధ్రసామ్రాజ్య చక్రవర్తియే. మనమహారాజునకు పురుషసంతానము లేదు. సామ్రాజ్యమునకు తరువాతి యధికారి యీయనయే.'

స్కంధవిశాఖనాగ దండనాయకునికి యూహ లేక పోలేదు. దండనాయకుడు బౌద్ధమతవిరోధి. శాంతిమూలుడును పూర్వశాతవాహనులవలె బౌద్ధులకు కూడ పాలిచెడివాడే. కాని విశాఖనాగుని బ్రాహ్మణమతాభిమానము బౌద్ధులకు నిర్మూలించెను. ఈ కారణముచేత రాజసోదరి శాంతిశ్రీదేవికి దండనాయకునకు మనస్సులలో పడదు. పైకి యీయన పోయి ఎప్పుడైనను శాంతిశ్రీ దేవి దర్శనము చేయుట కలదు చక్రవర్తికి తన యక్కగారియందలి గౌరవప్రేమలచేత విశాఖనాగుడేమియు చేయలేదు.

ఆ యింట రాజునకు పుత్రోత్పత్తియైన దన్న సంతోషము గోచరించలేదు. తల్లి గర్భవతి యైనకాలమున పట్టమహిషిని అడవి శాంతిశ్రీయు పోయి చూచుటకైన వీలుకాలేదు. అయినను ఇంట నత్సవము మాత్రము జరుగుచు నేయుండెను. ఉత్సవపు కళ లేదు.

మహారాజ సౌధమున వారాంగనల పాటమంజీరఘుళింఘుళారవము తద్వదనచిక్కణదరహాస సితకాంతి సమ్మిశ్రిత తాంబూల నవారుణచ్ఛాయలు తద్ధస్తాగ్ర పతాకాదిహస్తనిమితాంగుళీ నఖ కాంతి కోరక పాటలచ్ఛాయలు మొగసాల కొడిమెల యందలి అనక దుందుభి భేరికా పటహాద్యవాద్యములు శబ్దమయ ప్రపంచమును జోలపాడి యాల కొట్టించెను. [ప్రకేపం]

—

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 17:

న్యూయార్కు ప్రత్తి:	జూలై	21.53/21.53	
అక్టోబరు	20 82/20 85:	డిసెంబరు	20-56
20-56	జనవరి	20-48/20-48	మార్చి
20 30/20-34	మే	20-07/20-07	
మిడ్లింగ్ హోదరు	22-47		
జూలై	(గరిష్టధర)	21.53	
	(కనిష్టధర)	21.44	

జూలై పాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		21.51
నిన్న	"	21.51
నేటి ముగింపు వెల		21 5
నిన్న	"	21.51

సుగంధాదిలేపనం

నవామేహము. మేహపొక్కులు, చర్మదులు, దురద, చిడుము మొదలగు సమస్త నవామేహములను హరించి రక్తమును శుద్ధపరచును. 20 మి॥ డబ్బీ రూ. 1/12/-. పోస్టేజి అ. 12. మా 150 రకముల ఔషధముల ప్రభావములను తెలుపు కాటలాగు ఉచితము.

చరకాశ్రమము

92, పట్నంబజారు :: గుంటూరు.



భవిష్యత్తు అస్థిరమైనది....

కేవలము సామర్థ్యము, కృషిలపన మీపై ఆధారపడియున్న కుటుంబమున కనుకూలమైన గుణపాఠి కలుగదు. ఎందుచేతననగా జీవితము అస్థిరములు. భవిష్యత్తు అనూహ్యమైనది. బిడెకవంతులైన భర్తలు, తండ్రులు తమ జీవితములను భీమా చేయించుకొని రక్షణ సేర్పాటుచేసికొందురు. ఇట్లు చేయుటవలన పోషకుడు మరణించుటవలన కలిగిన క్లిష్టపరిస్థితులలోగూడ కుటుంబము నిరాధారముగ నుండదు.

జనరల్ ఎస్యూరెన్సు సొసైటీవలన మీరు పొందు లాభ మేమన:— ఈ కంపెనీవారి సుస్థితి, అగ్రగణ్యత. నీకు సంపూర్ణమైన కాపుదల, ఆధారము నిచ్చును. జీవితభీమా, మరి ఇతరవిధములైన భీమాలు ఈ కంపెనీలో కనీసపుబర్చుతో చేయించుకొని పూర్తియైన రక్షణ పొందుడు. భారతదేశపు పరిస్థితులకు అనుకూలముగా నుండుటకు ప్రత్యేకముగా నేర్పరచిన ఈ కంపెనీవారి వేరువేరు పాలిసీలలో ఆకర్షణీయమైన నిబంధన లనేకము లున్నవి.

జనరల్ ఎస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్ వారి నూతన కార్యనిర్వాహకవర్గమునకు ఆధారమునిచ్చు డైరెక్టర్లబోర్డులో, శ్రీ. బి. ఎన్. జలాన్ గారు (అధ్యక్షులు), శ్రీ సురాజ్ మల్ నాగర్ మల్ కంపెనీవారి ఇతర ముఖ్యోద్యోగస్థులు, భారతదేశములోని ప్రఖ్యాతవ్యక్తులు, వ్యాపారస్థులు గలరు.

ది జనరల్ అస్యూరెన్సు సొసైటి లిమిటెడ్
హెడ్ ఆఫీసు: అజ్మీర్
అతిపురాతనమైనది — అతిపెద్దదైనది
ESTD 1907 THE GENERAL ASSURANCE SOCIETY LIMITED

మద్రాసు ఆఫీసు: 304 - 306, కంబంచెట్టివీధి. బెంగుళూరు సిటీ ఆఫీసు 111. గాంధీనగర్. సుక్కరు బద్దారి, సికింద్రాబాదు, ఉత్తర అర్కాటుగూడ.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింథెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరియైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P O

ఇది మొదట తరగతి యింటియన్ ప్రాడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యంత్రములకు యెమెరీకన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే అనుమతింపబడినది. గదరు డిపార్టుమెంటువను, ఇండియన్ రైల్వేలకును వైమానికశాఖవారికిని సప్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, :: MADRAS.

F. S. 4130

☆ చిట్టచివర మిగిలిపోయిన ముక్కను పారవేయక క్రొత్తసబ్బుకు అతుకుడు.
☆ ఎల్లప్పుడు ఆరియందు నట్లుగాను 501 స్పెషల్‌ను రబ్బర్ మేట్ మీదగాని, తీగె పెట్టెలోగాని యుంచుడు.
☆ బట్టలను 501 స్పెషల్ సబ్బుతో పురుకుటకు ముందు వాటిని వేడినీళ్లలో నాన పెట్టుడు.
☆ 501 స్పెషల్‌ను బట్టలకు ఎక్కువ పట్టించరాదు. జిడ్డుగా వాడినవస్త్రములు ఎక్కువ మన్నును.

టామ్కో సేల్సు డిపో, మద్రాసు — విశాఖపట్నం.

దితాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్, తాతాపురం — బొంబాయి.

ఈ శుభ్ గనోక్వైల్ అన్నిచోట్ల దొరకును
అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

రక్షిత మాత్రలు

ఇంద్రియపటుత్వము పరిగింపి ఎంత బలహీనుని కయినను ఆనంద మిచ్చును.
10 రోజులకు రూ 2/8; 20 రోజులకు రూ 4/8.
మెడికల్ ప్రాడక్ట్సు 79, వరదాచారి స్ట్రీట్, పి.బి., ఇ. టి., మద్రాసు.

కావలెను

ఆంధ్రదేశమం దన్నిచోట్ల సుప్రసిద్ధమైన Soda washing Commercial Alkali Horse Brand, అమ్ముటకు ఏజంట్లు కావలెను. Apply: Balantram Industries, Rajahmundry.

EDUCATIONAL

ANDHRA CHRISTIAN College, Guntur, reopens Thursday June 22, 1944 for admissions. Regular lectures begin Tuesday, June 27, 1944.

నల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు చూచి మెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనికిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిపుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,
P. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-
సౌత్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.







మదరాసుకి మినుములు

వారంలోగా వస్తాయి

మదరాసు, జూను 17:

మదరాసులోని ట్రిప్లికేను స్టోర్సు కొరకు 240 బస్తాల వాగను మినుములు రాజమండ్రినుండి పంపబడెను. వచ్చేవారంలో టి. యం. సి. ఎస్ స్టోర్సులో మిన ప్పప్పు విక్రయింప బడగలదు.

20.00 బస్తాలు గోదావరినుండి మదరాసునకు పంపబడుటకు సిద్ధంగా నున్నవి. వీటిని త్వరగ తెప్పించే యేర్పాటు కలక్టరుగారు చేస్తున్నారు. పడవలపై వాటిని లోకు వ్యాపారస్థులు తెప్పచుకోవచ్చును. అట్లయిన సుమారు రోజులు పట్టును. ఈ లోగా కొన్ని రైలువాగనులు ట్రిప్లికేను స్టోర్సువారికై ప్రత్యేకించబడునని తెలియుచున్నది.

సస్యాభివృద్ధి కృషి

సాగు 10 లక్షల ఎకరాలు, 10 ల. టన్నులపంట వృద్ధి

"ప్రభుత్వంవారు సస్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభించి మూడేండ్లపైన ఉద్యమంక్రింద నీటలగా ఎంత ఖర్చయిందో తెలుపుట కష్టం. కాని ప్రభుత్వంవారి అంచనా లెక్కలప్రకారం వ్యవసాయపు బడ్జటులో 1939-40 సం॥ ఖర్చు రూ 19 80 ల. ఉంటే, వరుసగా తరువాత వత్సరాలు, 20 57 ల, 22 48 ల, 32 78 లక్షలు గ ల దు- జ రు గు చు న్న వత్సరం (944-45) అంచనాలలో ఖర్చు 41 05 లక్షలు గలదు. ఈ ఖర్చులో వ్యవసాయశాఖ ఉద్యోగుల కరువుభత్యాలు కూడా చేరినవి కనుక, కేవలం వ్యవసాయానికే ఎంత ఖర్చయిందో చెప్పవీలులేదు.

ఇంతవరకు యీ ఉద్యమం కొరకు పి. డబ్ల్యు డి. స్కీముల క్రింద రూ 52 లక్షలు, మైసూరు ఇరిగేషను పనులకు రూ 12 ల, తక్కాలి ఋణాలకు 26 5 ల ఖర్చుచేసిరి. ఇదిగాక రిజర్వు రిమిషనులు సాలీనా రూ 1 6 లక్షలిచ్చిరి.

1348 ఫస్లీలో 270 లక్షల ఎకరాలు సాగునం దుండగా 1358 ఫస్లీలో 280 ల. ఎకరాలుగలదు. అనగా 10 లక్షల ఎకరాలు ఎక్కువగ సాగయినవి.

ఆహారధాన్యాల పంటల మొత్తం అంచనా 1938-39 సం॥ యుద్ధానికి పూర్వం 97.2 ల టన్నులుంటే 1942-43 లో 103 2 ల టన్నులు, 1943-44 లో 108.5 ల టన్నులుండెను. అనగా యీ మూడేండ్ల లో 10 ల. టన్నులు ఎక్కువ పండింది.

కృష్ణా గోదావరి జిల్లాల్లో సాగు విస్తీర్ణం

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, జూన్ 17:

నిరుటికంటె కృష్ణాఉభయ గోదావరి జిల్లాలలో అధికోత్పత్తి విధానము క్రింద 48785 యకరములు సాగుబడి చేయబడి వట్లు పండింపబడినట్లు వ్యవసాయ శాఖవారి లెక్కల ప్రకారము తేలుచున్నది. తూర్పుగోదావరిజిల్లా (1942-43) సంవత్సరములో వట్లుపండించిన భూమి విస్తీర్ణము 661100 యకరములు, 1943-44 సంవత్సరములో వట్లు పండించిన భూమి విస్తీర్ణము 6,82,800 యకరములు, నిరుటికంటె ఈ సంవత్సర మధికసాగు చేయబడిన విస్తీర్ణము 21,700 యకరములు పడమటి గోదావరిజిల్లాలో సాగుఅయినభూమి 1943-44 6,82 700 యకరములు. నిరుటికి ఈయేటికి యేమీ హెచ్చుతగ్గులు లేదు. అయితే కొన్నివేల యకరములకు రెండవపంట కనువు కల్పించింది ప్రభుత్వము.

కృష్ణాజిల్లాలో వట్లుపండించిన భూమి విస్తీర్ణము 1942-43 లో 5,70,200 యకరములు 1943-44 లో 5,97,285 యకరములు ఈ సంవత్సరపు అదనపు సాగు 27,085 యకరములు.

కృష్ణాజిల్లాలోని గుడివాడ తాలూకాయందు 1942-43 లో 120006 యకరములు పల్లపుసాగు, 1943-44 సంవత్సరములో 128564 66 యకరాలు. అదనపుసాగు 8558 66 యకరములు.

ఈ మూడు జిల్లాలలోను ఈ సంవత్సరం అదనపు సాగయైన ప్రతి యకరాకు 10 బస్తాలు చొప్పున పగటున పంటపండిందని చెప్పవచ్చు. ఆ లెక్క ప్రకారము 48785 యకరములకు 48785 పట్ల వట్లు అదనంగా పండినవన్నమాట.

పాలకొండలో ఆహారపరిస్థితి

రాజాం, జూను 15:

పాలకొండ తాలూకాలో గ్రామాదులందు ఆహారపరిస్థితి చాలా విషమంగా నున్నది బియ్యం రూపాయకు 1¼ శేర్లు, జొన్నలు 3 శేర్లు, కొత్తపంట బియ్యం 2 శేర్లగంటున అమ్ముచున్నది ఆహారధాన్యాలు లేకుండా చాలామంది ప్రజలు పస్తు ఉంటున్నారు ఉక్కిరి లేకు దుంపలు వల్లకూడా ప్రజలు బాధపడుచున్నారు. అనేకులు డెల్టాజిల్లాకు వెళ్లిపోతున్నారు. (స్వ. వి.)

మిల్లుబట్టల పంపకము

మద్రాసు టెక్స్టయిలు కమిషనరు వివరణ

మద్రాసు, జూను 17:

ఇటీవల టెక్స్టయిలు కమిషనర్లు బొంబాయిలో సమావేశమై కొన్ని నిర్ణయములు గావించియుండిరి. ఈ నిర్ణయముల వల్ల మద్రాసు రాజధానికి కలుగు లాభనష్టములను మద్రాసు టెక్స్టయిలు కమిషనరు శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ ఐ. సి. ఎస్. గారు ఈ క్రిందివిధముగా వివరించి చెప్పిరి: బొంబాయి టెక్స్టయిలు కమిషనరు వశపరచుకొన్న బొంబాయి రాజధానియందలి పది మిల్లులు ఉత్పత్తిచేయు బట్టలను సరిగా పంపకముచేయుటకై ఒక స్కీము తయారుచేయు నుద్దేశ్యముతో నేను బొంబాయి వెళ్లితిని. ఇప్పుడున్న పరుకులో మద్రాసు వాటా 1459 బేళ్లుగా నిర్ణయింపబడినది. ముందు ఈ మిల్లులు ఉత్పత్తి చేయుబట్టలగూడ ఈ విధముగా ప్రత్యేకింప నుద్దేశించుచున్నారు.

తమవాటాను పంపకము చేయుటకు మద్రాసుప్రభుత్వముచా రొక స్కీము తయారు చేసియున్నారు. ఈ పరుకును పుచ్చుకొనవలసినదని 13 స్టోరు వర్తకులు ఆహ్వానింపబడిరి. ఈ పరుకు ఈ 13 స్టోరికి యివ్వబడును. వీరు తమ కోటాలో 100 కి 80 వంతులు తమ ప్రాంతముల యందలి ప్రధానవిక్రేతలకు పంచవలెను. లోకు వర్తకులకు అమ్ముసప్పుడు ఈ ప్రధాన విక్రేతలు తమ ఖర్చులుగాక గరిష్ఠధరలపై 100 కి 4 వంతులు లాభము మాత్రమే పొందదగియున్నారు. చిల్లరవర్తకులనుండి లోకువర్తకులు 100 కి 10 వంతులు నికరలాభము పొందవచ్చును. ఇక ముందు మిల్లులు ఉత్పత్తి చేయు బట్టవిషయమున గూడ ఈ పద్ధతే అవలంబింపబడునని తలపవచ్చును. మద్రాసు కోటా నెలకు 1650 బేళ్లుగా నిర్ణయింపబడినది.

జనరల్ కోటా స్కీమును, ఉత్పత్తి కేంద్రములనుండి లోటు ప్రాంతములకు క్రమమైన పద్ధతిలో ఎగుమతిచేయు విషయమును, టైమెన్సులిచ్చు పద్ధతిని మార్చు విషయమును, వర్తకుల లాభములను తగినట్లుగా మార్చు విషయమును సభవారు చర్చించిరి. టెక్స్టయిలు బోర్డువారున్నూ సదరు బోర్డు ఉపసంఘమున్నూ త్వరగా బొంబాయిలో సమావేశమైన మీదటనే తుదినిర్ణయములు గావింపబడును.

(అ. ప్రె.)

బొంబాయి రాయలసీమ ఋణనివారణ సంఘం

పై సంఘం తరపున బుల్లుసు సాంబమూర్తి, నేతి వెంకటాచలపతి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, టి. ఎస్. రామకృష్ణారెడ్డి, చావలి నాగేశ్వరరావు, వి. నారాయణమూర్తి, కె. యల్. యస్. సోమయాజులు, కె. పున్నయ్యగార్లు ఈ నెల 25 వ తేదీనుంచి 30 వ తేదీవరకు చిత్తూరు, కడప, ఆదోని, గుంటకల్, నంద్యాల పట్టణములకు వెళ్లెదరు. ఋణనివారణ కార్యక్రమములందు ఉత్సాహంగలవారు కమిటీసభ్యులను కలుసుకొని సూచనల చేయవలసిందని బొంబయి కమిటీసంయుక్త కార్యదర్శి చావలి నాగేశ్వరరావుగారు విజ్ఞప్తి చేయుచున్నారు.

కార్యక్రమం

25 ఆదివారం చిత్తూరు (మధ్యాహ్నం 2 గంటలకు) 26 సోమవారం కడప (1-30 కు) 27 మంగళవారం ఉదయం 7గం. ఆదోని, 28 బుధవారం సాయంత్రము 4 గంటలకు గుంటకల్లో సమావేశం, 29 గురువారం మధ్యాహ్నం 1-30 కు నంద్యాల, 30 వ తేదీ మధ్యాహ్నం నంద్యాల నుంచి బెజవాడకు బయలుదేరుతారు.

బురదపత్తి పండించరాదు

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

దత్తమండలాలలో 1944-45లో గూడ ముంగారి ప్రత్తి పండించరాదని ప్రభుత్వంవారు లోగడ ప్రకటించియుండిరి. 1944 జులయినుండి విశాఖపట్నం జిల్లాలో బురదపత్తి (సన్నపత్తి) పండించరాదనియు, దానికి బదులు ఆహారధాన్యాలు పండి చాలనియు యిపుడు నిశ్చయించిరి. గుంటూరు జిల్లాలో కాకినాడ ప్రత్తిపాలలలో రెండు వరసల పరిచేనుకి మధ్య ఒక వరసగా వేసి పండించాలిగాని పూర్తిగా ఆ ప్రత్తియే పండించరాదని 13 వ తేదీన డిఫెన్సు రూల్సు ప్రకారం ప్రకటించిరి. ఈ నిర్బంధం వలన రయితులకు నష్టం వచ్చినచో పరిహార మిచ్చుటగూర్చి ఆలోచింపబడుచున్నది.

కస్తూరీబాయ్ స్మారకనిధికి

మదరాసు, జూను 15:

ఎస్. ఎస్. వాసుగారు, ఆనంద వికటను సంపాదకులు కస్తూరిబా స్మారకనిధికి రూ 2500 యిచ్చిరి.

మదరాసు నగరంలో యిప్పటికి యీ నిధి రూ 1,21,041-2-6 వసూలయింది.

ఆంగ్లస్త్రీకి మానభంగం

నీగ్రోకు మరణదండన తప్పింది

లండను, జూను 17:

జనరల్ ఐసెన్ హోవరు అర్జీపడుట వల్ల ఒక నీగ్రో సైనికుని ప్రాణము దక్కి అవకాశము కలదు. ఒక ఆంగ్లస్త్రీని బలాత్కారముగా మానభంగముచేసెనను నేరముపైసైనికవ్యాజ్యస్థానము వారు ఈనీగ్రోకు మరణదండన విధించియుండిరికాని సైన్యపరీక్షలో బలవంతముగా మానభంగముచేసిన లక్షణము లేవియు కనబడలేదు ఈ కేసు క్రిటనులో చాల అశాంతి కలుగజేసెను. నేరస్థుని యెడల దాక్షిణ్యము చూపవలెనని కోరు దరఖాస్తులలో అనేకవేలమంది సంతకములు చేసిరి 32 వేలమంది నీగ్రోలు సంతకములు చేసి జనరల్ ఐసెన్ హోవరుకు ఒక దరఖాస్తు పంపుకొనిరి. ఈదరఖాస్తుకు యిప్పుడే ఈక్రింది ప్రత్యుత్తరము వచ్చెనని తెలియుచున్నది "అత్యంత హేయములగు నేరములకు శిక్ష మరణదండన విధించు పద్ధతిని బాధ్యతగల అమెరికను అధికారు లెన్నడును ఆలోచించి యుండలేదు. ఈ నీగ్రో కేసులో ముద్దాయి వాదమునకు అనుకూలమైన పరిస్థితులు చాల కలవని నాకు తెలుపబడినది కనుక తుది పున్నవిచారణలో శిక్ష తగ్గునని నేను నమ్ముచున్నాను."

ఇరువిషయమై తుది నిర్ణయము గావింపవలసినవాడు సర్వసేనాధిపతి యగు ఫ్రెడెరిక్ రూజువెల్టు. నేరస్థునియెడల దాక్షిణ్యము చూపవలసినదని జనరల్ ఐసెన్ హోవరు ఇచ్చిన సలహాను ప్రెసిడెంటు రూజువెల్టు అంగీకించునని ఆశింపబడుచున్నది. ఒ. ప్ర. వి.

ఇంగ్లండుపై నైమానికులు లేని విమానాలదాడి

లండను, జూను 17:

నేటిదినం మధ్యాహ్నంనండి రాత్రి అంతయు వైమానికులులేని విమానాలు దక్షిణ ఇంగ్లండు ప్రాంతాలలో కనుపడినవి నేటిదినం ఈవిధంగ ఇంగ్లండుపై దాడి సలుపవచ్చిన ఈవిమానాలలో అధికభాగం ధ్వంసము చేయబడిన విని అధికారప్రకటన గావింపబడినది శత్రువు లుపయోగించుచున్న ఈనూతన విమానాల నెదుర్కొనుటకును, ఈవిమానదాడుల సందర్భాన సంరక్షణ ఏర్పాటులు గావించుటకును డిఫెన్సు శాఖాధికారులు శాస్త్రపరిశోధకుల సలహాలను తీసికొనుచున్నారని తెలియుచున్నది.

కలకత్తాలో చావులు

కలకత్తా, జూను 17:

నిన్న కలకత్తా ఆసుపత్రులలో 7 గురు నిరాహారులను రోగులను చెర్చుకొనిరి. ఒకడు మరణించెను. ముగ్గురిని పంపివేసిరి.

ఫిన్లండులో రష్యావిజయాలు

మాస్కో, జూన్ 17:

ఫిన్లండులో ప్రతిఘటన తీవ్రంగా వున్నను కరేలియను భూమిలో రష్యా సేనలపురోగమనం తృప్తికరంగ కొనసాగుచున్నదనియు, నేటిదినంజరిగిన యుద్ధములో దాదాపు 120 జనానాశములు రష్యనుసేనల కశమైనవనియు సోవియటుప్రకటన తెలుపుచున్నది. రష్యనుసేనలు మాగ్రహీం రతుగ్రామములను సమీపించుచున్నవి. యుద్ధఫలితాన్ని నిర్ణయింపగల సంగ్రామం త్వరలో సేజరుగవచ్చునని సైనికవ్యాఖ్యాతలు అభిప్రాయపడుచున్నారు. లడోగ, రస్సప్రాంతములలో రష్యనులు కొత్తసేనలను దింపవచ్చునని రూటరు ప్రత్యేకవిలేఖరి అభిప్రాయం తెలుపుచున్నాడు.

రష్యావిమానాలు ఫిన్లాండులోని పెస్కు విమానాశ్రయాలపై బాంబులు వేసినవనియు, శత్రుస్థావరాలకు అధికమునష్టం కలిగిన దనియు అధికారప్రకటన తెలుపుచున్నది.

గాంధీజీ లేఖలు

4 బహిరంగ లేఖలు

బట్టలు ప్రకటన హోంసెక్రటరీ ఆరోపణల సందర్భమున హోం డిపార్టుమెంటు వారు నాకు రెండు సమాధానములు పంపినారు. అవి నాకెంతమాత్రమును సంతృప్తికరముగ లేవని తెలుపుటకు విచారించుచున్నాను. జరిగిన విషయముల వారు చూడకపోవు. సత్యమును ఎదుర్కొనుటకు ఇచ్ఛగించరు. రాజకీయ రంగములోనైనను వారి ముఖరత్వము ఇసుమంతయు తనుకంజవేయదు. హోండిపార్టుమెంటు వారితోనా పుత్తర ప్రత్యుత్తరములు సాగుచునేయుండును కాని మీరు ఒక్కరవ్వ మీదృష్టి నటుసారించ గోరెదను. అదియైనను మీకు తీరికయుండి, బుద్ధిపుట్టినచో! నేను చెప్పినమాటల చెవిని బెట్టి మీరాబాయి విషయము ఆలోచించుచున్నామని తాము వ్రాసినందుకు సంతోషము. అందులకెంతయు కృతజ్ఞుడను.

మీ విశ్వసనీయుడు,
(సం) ఎ. కె. గాంధి.

రేషనింగు నిబంధనల ఉల్లంఘనకు శిక్ష

బొంబాయి, జూను 15:

తమ కుటుంబములోని వారు వెళ్లిన విషయము తెలుపక, వారి రేషను గూడ పుచ్చుకొన్నందుకు బొంబాయి నగరములో యిద్దరికి కఠిన చెరపాలు శిక్షలు విధింపబడినవి. అ. ప్రె

వేజీలు **వస్త్రగుణప్రకాశిక** వెల
1168 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ముఖ్యమైన నోటీసు

1944 జూన్ గోదావరి పుష్కరము

యుద్ధపరిస్థితులవలన ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు పై ఉత్సవసందర్భమున స్పెషల్ ట్రెయినులు యేర్పాటు చేయజాలనందుకు విచారించుచున్నారు. రైల్వేరేట్లలో తగ్గింపుగూడ చేయబడవు.

రైలుబండ్లు అన్నిటిలోను ప్రజలు క్రిక్కిరిసి ప్రయాణము చేయుచున్నారు. కాబట్టి పై ఉత్సవమునకు ప్రయాణము మానుకొనవలసినదిగా ప్రజలను మిక్కిలి కోరడమైనది.

మద్రాసు, 8-6-44.
డి. ఒ. థామస్,
అక్టింగ్ చీఫ్‌కమర్షియల్ మేనేజరు.

4 విషయములు

కేశసీరా

శ్రేష్ఠతకు

* శాశ్వతముగా నుండును.
* ధారాళముగా ప్రవహించును.
* త్వరగా అగును.
* అడుగున మురికి చేరదు.

ఏ షాపులోనైనా దొరకును.

ఎస్. విశ్వనాథం అండ్ కో.,
44, బందరువీధి, — — మెయిన్‌రోడ్డు,
మదరాసు. — — విజయనగరం.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

యాలం నోటీసు

ఇందువల్ల యానన్మందికి తెలియజేయడ మేమనగా కోపూరు వాస్తవ్యులు కీర్తిశేషులైన సన్నపురెడ్డి శేషురెడ్డిగారు తే 22-11-39 న్ని వ్రాసిన్న వీలునామావల్ల నెల్లూరు జిల్లాబోర్డుకు సంక్రమించిన కోపూరు, ములుమూడి గ్రామాదులలోని యీ క్రింది షెడ్యూలులో వివరించిన భూములు నెల్లూరు సబ్ కోర్టువారి వలన ఓ. యస్. నెం. 18/42, 36/42, 53/42, 54/42, 52/43 క్లులో సదరు సన్నపురెడ్డి శేషురెడ్డి బాకీలకుగాను నెల్లూరు జిల్లాబోర్డు మీద యివ్వబడిన డిక్రీ మొత్తములు చెల్లించుటకుగాను 1944 సం॥ జూన్ నెల తే 26—6—44 సోమవారము ఉదయము 9 గంటలకు కోపూరు
27—6—44 మంగళవారము ముదుమూడి

గ్రామములలో చావడిపద్ద బహిరంగమున యాలం చేయబడును. యాలమునకు సంబంధించిన షరత్తులు వగైరాలు నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసులో నేరుగా గాని లేక వ్రాతమూలకముగా గాని కనుగొనవచ్చును.

నెల్లూరు, తే 13-6-44
పి. గోవిందురెడ్డి,
నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు.

షెడ్యూలు

కోపూరుగ్రామం - కోపూరుతాలూకా - యాలం తేది 26-6-44

పట్టా నెంబరు.	సర్వేనెంబరు.	విస్తీర్ణము.	నంజా లేక పుంజా
79	191	ఎ. 0-38	పుంజ
233	198	8-00	,,
64	577	1-80	నంజ
	572	0-38	,,
	567	4-99	,,
	568	2-08	,,
	569	8-39	,,
	570	3.01	,,
	571	3-13	,,
	565	6.20	,,
344	268	7-74	పుంజ
	267	0-24	,,

ములుమూడి గ్రామం - నెల్లూరుతాలూకా - యాలం తేది 27-6-44

పట్టా నెంబరు.	సర్వేనెంబరు.	విస్తీర్ణము.	నంజా లేక పుంజా.
55	80	ఎ. 0-88	పుంజ
436	230	1-22	,,
98	237	1-50	,,
108	250	0-56	,,
229	61, 62, 63A, 63B, 64, 65, 70	51-05	,,
	207, 215	14-38	,,
	234, 233, 235A, 236	21 90	,,
	253, 256	11-77	,,
	254, 255, 265	20-22	,,
	211A	0-37	నంజ
	205B	0-20	
	208A/2	1-99	
	209B	4-54	
	210B	0-87	
125	232	8-00	

"బైసురేటెడ్" మెగ్నీషియా

BISMAG
REGD TRADE MARK

(సంగ్రహంగా "బిస్మాగ్") ఇప్పటి "బిస్మాగ్" కార్టన్‌కు బదులు యుద్ధసమయపు ప్యాకింగులో అమ్మబడును. ప్రతి సీసామీద "బిస్మాగ్" సీలు చూచుకొనుడు.

ఖరీదు: చిన్న పైజు పరు. 1-2-0, పెద్దపైజుకు రు. 2-4-0 కంటె హెచ్చు యివ్వవద్దు.

భోజనవేళకు

కడుపులో బాధలు పోగొట్టుకోవచ్చును. "బైసురేటెడ్" మగ్నీషియా "Bisurated" Magnesia అలవర్చుకుని ఆరోగ్యాన్ని చక్కపర్చుకొనండి. భోజనవేళకు ఒక చెమిచాడు, కొద్దిగా నీళ్లలో వేసుకుని పుచ్చుకొండి లేక 4, 5 బిళ్లలు వేసుకొనండి. అప్పటికే కూడుకొనియున్న అధిక ఆమ్లాన్ని సమపరచి కడుపులోని మంట తగ్గించును. వేడే స్రారంభించును. No. 6

బిస్మాగ్ లిమిటెడ్,
బ్రేడన్ రోడ్డు, లండన్, ఎన్. 16.

వెంటనే మీరు సుఖముగా నుందురు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.